
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 15, జూన్ 2025 | 16 పేజీలు




2వ పేజీలో..

## రాజీమార్గంతో సమస్యలు సత్వర పరిష్కారం

**యాదగిరిగుట్ట జడ్జి చండీశ్వరి దేవి**
**374 కేసులు పరిష్కారం,**
**ఒకే వ్యక్తిపై ఉన్న 16 కేసులు కొట్టివేత**

భువనగిరి, జూన్ 14 ప్రభాతవార్త
రాజీమార్గంతో సమస్యల సత్వర పరిష్కారం అవుతాయని అదే రాజమార్గమని మొదటి శ్రేణి యాదగిరిగుట్ట



# భారమైన యాప్!

## మొహం చాటేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

**ఉన్న యాప్‌లతో ఉక్కిరిబిక్కిరి**

**పారిశుద్ధ్య పనుల వివరాల నమోదు తో సమయం వృథా**

**మరో యాప్‌తో కార్యదర్శుల పరేషాన్**

**గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు జిపిఎస్ ట్యాగ్ ల ఏర్పాటు**

**ఆదేశాలు జారీ చేసిన ఉన్నతాధికారులు**

**ప్రక్రియ పూర్తి కి అధికారుల చర్యలు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : సర్పంచులు లేకపోవడంతో గ్రామాల్లో సమస్యల పరిష్కారంలో ప్రత్యేక అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శి ప్రధాన భూమిక వహిస్తున్నారు. అందుబాటులో పంచాయతీ కార్యదర్శులు ఉండటంతో వారిపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది. సర్పంచులు ఉంటే అంతగా పని ఒత్తిడి కార్యదర్శులపై ఉండదు. 18 మాసాలుగా కార్యదర్శులు పడుతున్న ఇబ్బందు లు అంతా ఇంతా కాదు. గ్రామంలో ముందుగా ఏ సమస్య వచ్చినా ముందుగా అందుబాటులో ఉన్న పంచాయతీ కార్యద ర్శిని అడగడం సర్వసాధారణమైంది. 2024 జనవరి 31న సర్పంచుల పదవీ కాలము ముగిసింది. ఫిబ్రవరి 2 నుండి గ్రామ పంచాయతీలన్నీ ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్ళాయి. ప్రభుత్వం నుండి నిధులు రాక కార్యదర్శులు సొంత ఖర్చులు పెట్టి గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికీ కార్యదర్శులు గ్రామాల్లో రోజు ఎన్నో పనులు నిర్వహిస్తూ పర్యవేక్షిస్తున్నారు. ప్రతి పనిని యాప్ లలో నమోదు చేస్తున్నారు. వివరాలను యాప్ లలో నమోదు చేయడం తోనే సమయం సరిపోతుంది. తిరిగి ప్రభుత్వము పారిశుద్ధ్య పనులకు సంబంధించి డి ఎస్ ఆర్ యాప్ ప్రవేశపెట్టి వివరాలు నమోదు చేయాలని ఆదేశించడంతో పంచాయతీ కార్యదర్శులు నానా అవస్థలు పడుతున్నారు. ఉన్న యాప్ లతోనే ఉక్కిరి బిక్కిరి అవుతున్న క్రమంలో మరో యాప్ ప్రవేశపెట్టి పారిశుద్ధ్య పనులు నమోదు చేయాలంటే తమ వల్ల కాదని మొహం చాటేస్తున్నారు. గ్రామాల్లో పనులు తలకు మించిన భారంగా తయారయ్యాయి. ఇప్పటికే



2 లో..




# కొత్త పింఛన్‌లు ఎన్నడో..?

## ఏడాది గడిచినా నెరవేరని మంత్రి హామీ

**ఆసరా లబ్ధిదారులకు ఇంకా పాత పెన్షన్లే**

**పెన్షన్ పెంపు లేదు.. కొత్త పెన్షన్లకు మోక్షమూ లేదు**

**పెన్షన్ల పెంపుపై ఆశగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులు**

భువనగిరి – ప్రభాతవార్త
ముచ్చటగా మూడేళ్లు గడిచిపోతున్నా కొత్త పెన్షన్లు మంజూరు ఫైల్స్ ఆటకెక్కాయి. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందు పర్చిన విధంగా కొత్త పెన్షన్లు మంజూరుకు మోక్షం కలగడం లేదు. 18 నెలలు గడిచిపోతున్నా ఆ ప్రక్రియ అక్కడే ఆగిపోయింది. చేయూత పథకం కింద పెన్షన్లు పెంచబోతున్నట్లు సాక్షాత్తు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖా మంత్రి సీతక్క 2024, జులై మాసంలో స్పష్టమైన ప్రకటన చేశారు. ఏడాది గడిచిపోతున్నా మంత్రి ఇచ్చిన హామీ నెరవేరకుండా పోయింది.



**మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

# ఆలేరు ఎమ్మెల్యే ఇంట్లో పనిమనిషి ఆత్మహత్య

యాదగిరిగుట్ట జూన్ 14 ప్రభాతవార్త:
యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల ఐలయ్య నివాసంలో పనిమనిషి ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనంగా మారింది. యాదగిరిగుట్ట టౌన్ సీఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామానికి చెందిన గంధమల్ల రవి వయసు 30 సం.లు,, అతని భార్య నవిత గత రెండు సంవత్సరాల నుండి బీర్ల ఐలయ్య ఇంట్లో పని చేసుకుంటూ అక్కడే ఉంటున్నారు, గంధమల్ల

# భారమైన యాప్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతిరోజు నివేదికలు యాప్స్ లో నమోదు చేస్తున్నారు. కొత్తగా పారిశుద్ధ్య పనులకు సంబంధించి డి ఎస్ ఆర్ యాప్ నమోదు చేసేందుకు ఎక్కువ శాతం మంది కార్యదర్శులు పట్టించుకోవడం లేదు. ఔట్సోర్సింగ్ ప్రాతిపదికపై పనిచేస్తున్న కార్యదర్శులు మాత్రమే ఈ యాప్ లో పారిశుధ్య పనులు నమోదు చేస్తున్నట్లు తెలుస్తుంది. మిగిలినవారు విముఖత వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 23 మండలాలు ఉన్నాయి. జిల్లాలో 455 మంది పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఎక్కువ శాతం మంది డిఎస్ఆర్ యాప్ లో పారిశుధ్య పనులకు సంబంధించి వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయడం లేదు. గత నెల 24న డిఎస్ఆర్ యాప్ లో పార్మిషన్ నివేదికను రోజువారీగా నమోదు చేయాలని కొత్తగా మార్గదర్శకాలు విడుదల చేశారు. సెలవు రోజుల్లో కూడా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఉన్న పనులతోనే సమయం సరిపోక నానా అవస్థలు పడుతుంటే కొత్త యాప్లు ప్రవేశపెట్టి వివిధ రకాల పనులు నమోదు చేయాలంటే తలకు మించిన భారంగా పరిణమించిందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలకు సంబంధించి నివేదికలను కూడా ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు పంపుతున్నారు. ఒకవైపు ఉన్న యాప్ లలో వివరాల నమోదు మరోవైపు నివేదికలు పంపడం ఇబ్బందిగా మారిన తరుణంలో కొత్త యాప్ ప్రవేశపెట్టి పారిశుధ్య పనులు నమోదు చేయాలని ఆదేశించడం ఎంత మేరకు సమంజసమని పలువురు కార్యదర్శులు ప్రశ్నిస్తున్నారు. డి ఎస్ ఆర్ యాప్ లో ప్రతిరోజు గ్రామాల్లో ఎన్ని గృహాల నుండి చెత్త సేకరిస్తున్నారు నమోదు చేయాలి. అంతేకాకుండా తడి, పొడి చెత్త ఎంత పరిమాణంలో సేకరించారనేది పొందుపరచాలి. ప్రతి ఇంటికి సంబంధించి చెత్త వివరాలు నమోదు చేయాలంటే ఎంత సమయం పడుతుందో అర్థమవుతుంది. ఇదే పని చేసుకుంటూ వెళ్తే మిగిలిన పనులు ముందుకు ఎలా వెళ్తాయని కార్యదర్శులు అంటున్నారు. ప్రస్తుతము గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఓటరు జాబితా సర్వే, ఇందిరమ్మ గృహాలు, ఆహార భద్రత కార్డులు, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాలకు సంబంధించి వివరాలను 10 రకాల యాప్ లలో నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలో పారిశుద్ధ్య పనులకు సంబంధించి మరో యాప్ ప్రవేశపెట్టి తమకు పని భారం పెంచుతున్నారన్నారు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో డంపింగ్ యార్డ్ పల్లె ప్రకృతి వనం స్మశాన వాటికల ఫోటోలు తీసి యాప్ లలో అప్లోడ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రోజు నిర్వహించాల్సిన పనులకు ఆటంకం కలుగుతుంది. ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ యాప్ ను ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. నల్గొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆయా పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులకు పని భారము పెరిగింది. గ్రామపంచాయతీలకు జూలైలో ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నెలలో నోటిఫికేషన్ జారీ చేసి జూలై నెలాఖరు నాటికి గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహిస్తామని ఈ మేరకు ప్రభుత్వము కసరత్తు చేస్తుందని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు నిలిచిపోతున్నాయని తద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం ఇబ్బందిగా మారడంతో జూలైలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము సన్నాహాలు చేస్తుంది. ఎన్నికల జరుగుతే ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ఇబ్బందులు తొలగనున్నాయి. ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము సిద్ధమవుతుంది. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో గ్రామ పంచాయతీకి సంబంధించి ట్రాక్టర్లను వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్లను సక్రమంగా ఉపయోగించేలా ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ప్రతి ట్రాక్టర్ కు జిపిఎస్ ట్యాగ్ లు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేసింది. జిపిఎస్ ట్యాగ్ తో ట్రాక్టర్ ఏ పరిసరాల్లో ఉంది ఎంత దూరం ప్రయాణించింది తదితర వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు అవుతాయి. అందుకే ప్రభుత్వము ప్రతి ట్రాక్టర్కు ఒక జిపిఎస్ ట్యాగ్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించి నిధులు విడుదల చేసింది. గ్రామాల్లో రాజకీయ ఒత్తిడికి తలకి ట్రాక్టర్లను పలు రకాల పనులకు ఉపయోగిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది. గ్రామపంచాయతీ ట్యాంకర్స్ ను కూడా కొందరు కాంట్రాక్టర్లు ఉపయోగించుకుంటున్నారు. ఈ క్రమంలో పారదర్శకంగా ఉండేందుకుగాను ట్యాగ్ లు ఏర్పాటు చేశారు. ఒక్కొక్క జిపిఎస్ ట్యాగ్ ఖరీదు 7వేల రూపాయలు. సూర్యాపేట జిల్లాలో 475 ట్రాక్టర్లకు ఈ ట్యాగ్ లను ఏర్పాటు చేయనున్నారు. వీటి విలువ 33.65 లక్షలు అని అధికారులు అంచనా వేశారు. ఉన్నతాధికారులు ట్యాగ్ ల ఏర్పాటు ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని ఆదేశించటంతో రెండు వారాల్లో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ట్రాక్టర్లకు జిపిఎస్ ట్యాగ్ ల ఏర్పాటు ఎంతో ప్రయోజనాన్ని కల్పించనుంది.



# ఆలేరు ఎమ్మెల్యే ఇంట్లో పని మనిషి అప్పుల బాధతో ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి..)

రవి మూడు సంవత్సరాల క్రితం ప్రైవేట్ బ్యాంకు నుంచి హోమ్ లోన్ తీసుకొని కిస్తులు కట్టపోవడంతో బ్యాంకు వారు ఇంటికి నోటీస్ అతికించడం జరిగింది ఈ క్రమంలో బ్యాంకు వారు ఇంటికి వేస్తారని భయం వేసి, 15 రోజుల నుంచి బాగా మద్యం తాగుతూ, ఏమి పని చేయకుండా ఉన్నాడు, ఇతనికి సొంత గ్రామంలో సైదాపురంలో కూడ అప్పులు తీసుకొని పెట్టకపోవడం సమస్యలు ఎక్కువయ్యాయి. ఇందువలన తీవ్ర మనస్తాపం చెందిన గంధ మల్ల రవి తాను నివాసం ఉంటున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంట్లో శుక్రవారం రాత్రి సుమారు 10.00 గం ల సమయంలో అతని కుటుంబ సభ్యులు వారి ఇంట్లో ఉన్న సమయంలో ఫోర్త్ ఫ్లోర్లో ఉన్న రేకుల షెడ్డుకి శాలువాతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.అతని భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యుల యొక్క వాంగ్మూలము నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు..భువనగిరి ఏరియా ఆసుపత్రిలో డెడ్బాడీకి పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# కొత్త పెన్షన్లు ఎప్పుడో..?

(మొదటి పేజీ తరువాయి..)

వచ్చే పెన్షను పెరుగడమేమో కానీ విధిరాతలు బాగా లేక ఇంటి యజమానుని పోగొట్టుకున్న బాధిత వి తంతు మహిళల దరికి గత మూడేళ్ల నుంచి ఆసరా పెన్షన్ల దరి చేరడం లేదు. 2022 సం.రంలో నూతన పెన్షన్లు మంజూరు చేసిన పాపాన పోవడం లేదు. ఇందిలా ఉంటే నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ స్కీంల అమల్లో భాగంగా అభయ హస్తం పేరిట 2023 డిసెంబర్ 28 నుంచి జనవరి 6, 2024 వరకు గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలనలో వృద్ధులు, వికలాంగులు, ఒంటరి, వితంతు మహిళలు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలంటూ దరఖాస్తులు చేసుకున్నా కనికరం చూపే నాధుడే కరువయ్యారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనతో గంపెడు ఆశలతో పెన్షన్లు మంజూరు కోసం దరఖాస్తులు చేసుకున్నా 18 మాసాలు గడిపోతున్నా గోస పట్టించుకనే నాధుడే కరువయ్యాడు. ఇదిలా ఉండగా 50 ఏళ్లకే చేనేత, గీత కార్మికులకు వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయడానికి అధికారులకు మనస్సు కరగడం లేదు. ఇదే వృద్ధాప్య పెన్షన్ పొందుతూ ఇంటి యజమాని చనిపోతే ఇంటి యజమానురాలికి మాత్రం వితంతు పెన్షన్ మంజూరు చేసేలా ప్రభుత్వం నిబంధనలు ఉన్నాయి. దీంతో వృద్ధాప్య పెన్షన్ లబ్ధిదారురు చనిపోతే అతని భార్యకు వితంతు పెన్షన్ మంజూరైన పరిస్థితులను చూసి గీత, నేత కార్మికుల కుటుంబాల బాధితులు గొల్లుమంటున్నారు. ప్రభుత్వం వితంతు పెన్షన్ మంజూరు చేయడంలో ద్వంద్వ విధానాల నిబంధనల్లో తొలగించి గీత, నేత కుటుంబాలతో పాటు భర్తలను కోల్పోయిన వితంతు మమిళలందరికీ పెన్షన్లను మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఆసరా పెన్షన్ల సాయం పెంపుపై ఆశలు..**

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆసరా పెన్షన్ రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు ఎప్పుడు ఇస్తారోనని లబ్దిదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా ఆసరా(చేయూత) కింద రూ.4 వేలు, ఇవ్వడం లేదని లబ్దిదారులు వాపోతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వివిధ వర్గాలకు ఇస్తున్న పెన్షన్ మొత్తాన్ని రూ.2016 నుంచి రూ.4 వేలకు, దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. కానీ 18 నెలలు గడిచిపోతున్నా ఇప్పటి వరకు ఎన్నికల హామీని అమలు చేయకపోవడంపై లబ్దిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసరా పెన్షన్ అర్హత వయస్సు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 65 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గించి, 2021 ఆగస్టులో దరఖాస్తులను స్వకరించారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందించారు. పెన్షన్లు మంజూరు చేయాలని వృద్దులు, దివ్యాంగులు తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కలెక్టరేట్లో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలోనూ ఫిర్యాదులు గోస వినిపించుకున్నా కనికరం చూపే నాధుడే కరువయ్యాడని పలువురు లబ్దిదారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**వృద్దులు మరణిస్తేనే మరోకరికి పెన్షన్..**

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖాధికారులు వృద్ధాప్య పెన్షన్ లబ్దిదారులు మరణిస్తే వారి కుటుంబంలో భార్యకు వెంటనే పెన్షిన్ మంజూరు చేయాలని ఆదేశించింది. దీంతో మరణించిన వృద్దుల వివరాలను, వారి కుటుంబంలో భార్య వివరాలను క్షేత్ర స్థాయిలో సేకరించి జిల్లా స్థాయిలో అధికారులు పంపుతుండటంతో పెన్షన్లు మంజూరు అవుతున్నాయి.

**యాదాద్రి భువనగిరి జిల్లాలో పెన్షన్ల పంపిణీ ఇలా..**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 99383 మంది లబ్దిదారులు వివధ రకాల పెన్షన్ డబ్బులు పొందుతున్నారు. అందులో వృద్దులు 36778, వితంతువులు 26775, దివ్యాంగులు 12825, ఒంటరి మహిళలు 2497, హెచ్ఐవి 504 మంది బాదితులు, ఫైలేరియా బాధితులు 232, డయాలసిస్ వ్యాధిగ్రస్తులు 111, గీత కార్మికులు 5715, చేనేత కార్మికులు 3091, బీడి కార్మికులు 915 మంది చొప్పున ఉన్నారు. ఆసరా పెన్షన్ పథకంలో భాగంగా ప్రతి నెలా దివ్యాంగులకు రూ.4016 ఇస్తుండగా, వృద్దులు, వితంతు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, బోధకాలు, ఎయిడ్స్, డయాలసిస్ బాదితులకు 2016 చొప్పున పంపిణీ జరుగుతుంది.

# రాజీమార్గంతో సమస్యలు సత్వర పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి..)




జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కె. చండేశ్వరి దేవి అన్నారు. శనివారం యాదగిరిగుట్టలో కోర్టు ఆవరణలో జరిగిన లోక అదాలత్ కార్యక్రమం సందర్భంగా దీర్ఘకాలంలో ఉన్న అనేక కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు. 374 కేసులు రాజీ పడ్డట్లు, కొట్టివేసినట్లు చెప్పారు. రాజపేట మండలంలో ఒకే వ్యక్తిపై ఉన్న 16 కేసులను రాజీమార్గం ద్వారా కొట్టివేసారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినాష్, ఏసిపి శ్రీనివాసరావు, సిఐ మాదాసు శంకర్ గౌడ్, భాస్కర్, రాజపేట ఎస్సై అనిల్ కుమార్, యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూదగాని శ్రీహరి గౌడ్, ఉపాధ్యక్షులు పెంట రమేష్, ప్రధాన కార్యదర్శి ఐరేని కృష్ణ, కోశాధికారి గణేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రేణుక, సంతోష, నవిత న్యాయ వాదులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర బైక్ దొంగ అరెస్ట్

## 5బైక్ లు స్వాధీనం

**మిర్యాలగూడ. జూన్ 14 ప్రభాతవార్త** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలువైన స్పోర్ట్స్ బైక్ ల దొంగతనానికి పాల్పడుతున్న బాల నేరస్తుడిని శనివారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అదుపులో కి తీసుకున్నారు. సీ ఐ మోతీరాం తెలిపిన వివరాల ప్రకారం... మిర్యాలగూడ మండలం చింతపల్లికి చెందిన నందిపాటి తరుణ్ (20) హనుమాన్ పేటలోని ఎస్సీ రెసిడెన్షియల్ హాస్టల్ ఉంటూ డిగ్రీ చివరి సంవత్సరము చదువుతున్నడు. గత నెల 29న తన యమహా ఆర్15 బైక్ ని హాస్టల్లో పార్క్ చేసి పడుకుని లేచి చూడగా బైక్ కనపడకపోవడంతో వన్ టౌన్ పోలీసులకు పిర్యాదు చేశాడు. శనివారం ఈదులగూడ చౌరస్తాలో వన్ టౌన్ ఎస్సై శ్రీనివాస్ వాహన తనిఖీలు చేస్తుండగా పల్సర్ బైక్ పై ఉన్న బాలున్ని ఆపి ధ్రువ పత్రాలు అడగ్గా పారిపోయే ప్రయత్నం చేయగా అదుపులోకి తీసుకొన్నారు. పోలీసు విచారణలో నిందితుడు బాల నేరస్తుడి గా తేలిందన్నారు. నిందితుడు ఎస్ఆర్ నగర్, కూకట్పల్లి, మధురానగర్, బెగుంపేట్, చందా నగర్ లతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని పెనుగంచిప్రోలులో బైక్ దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించారు. దొంగతనం కేసులో ఎస్ఆర్ నగర్ పోలీసులు నాంపల్లి లోని జువెనైల్ కోర్ట్ కు తరలిస్తుండగా నిందితుడు తప్పించుకు



పోగా నాంపల్లి పోలీసు స్టేషన్లో అతని పై మరో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి బెంగళూరులో ఉంటూ తన నేర ప్రవృత్తిని కొనసాగిస్తున్న బాలుడు, విలువైన బైక్ లను దొంగిలించి ఇన్స్టాగ్రామ్ లో కొనుగోలు దారులను పరిచయం చేసుకుని ఒక్కొక్క బైక్ ను 15 నుంచి 20 వేల రూపాయల వరకు అమ్మి సొమ్ము చేసుకునేవాడు. పట్టుబడిన నిందితుణ్ణి వద్ద నుంచీ రూ. 11.50లక్షలు విలువైన 5 బైక్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చాక చక్యంగా నిందితుణ్ణి పట్టుకున్న సీఐ సీ హెచ్ మోతీరామ్, వన్ టౌన్ ఎస్.ఐ బీ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ ఎన్. శ్రీను, బీ వీరబాబు, బీ రాజు, బీ ప్రసాద్ లను ఎస్పీ శరత్ చంద్ర పవర్. డీ ఎస్పీ రాజశేఖర్ రాజులు అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## చెరువులో పడి వ్యక్తి మృతి

*కోదాడ, జూన్ 14, ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భాతరాజు మైసయ్య (52) గేదలు మేపేందుకు చెరువు సమీపానికి వెళ్లినట్లు తెలిపారు. చెరువులో నీరు తాపిస్తున్న క్రమంలో వాటిని చెరువులో నుంచి పైకి పంపించే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి చెరువులో మునిగి పోయినట్లు తెలిపారు. పక్కనే గేదెల కాస్తున్న మరో మహిళ చూసి తన కుమారునికి ఫోన్ చేయగా అతను, మరొక ఇద్దరు వ్యక్తులు వచ్చి చెరువులోకి దూకి అతనిని బయటకి తీశారు. అతను అప్పటికే చనిపోయి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి భార్య సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

# బేతవోలులో చోరీకి పాల్పడ్డ గుర్తు తెలియని వ్యక్తులు

*చిలుకూరు జూన్ 14 ప్రభాతవార్త*

మండలంలోని బేతవోలు గ్రామంలో శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో బీరువాలు పగలకొట్టి రెండు ఇల్లుల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డ సంఘటన చోటు చేసుకుంది. బాధితులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బేతవోలు గ్రామానికి చెందిన ఎర్రమళ్ళ బాలకృష్ణ హైదరాబాదు పని నిమిత్తం వెళ్ళగా ఆ ఇంట్లో 15 తులాల వెండి రూ. 60 వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఈ విషయంపై పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి విచారిస్తుండగానే కట్ల నాగమణి ఇంట్లో,4 జతల దిద్దులు ఒక సేను ఒక ఉంగరం ఐదు జతల పట్టీలు మూడు చిన్న ఉంగరాలు రాత్రి 12 గంటల



సమయంలో అపహరించి బ్యాగును కాలువ వద్ద వదేసి బైకుపై వెళ్తుండగా ఆంజనేయ స్వామి గుడి వద్ద పోలీసులు తనిఖీ దొంగలు చేస్తుండగా పోలీసు బైక్ ని ఢీ కొట్టి వెళ్లినట్లు తెలిపారు ఇందులో పోలీస్ తిరపయ్యకు కాలికి గాయమైంది. సుమారుగా పది లక్షల నష్టం వాటిలినట్లు బాధితులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురభి రాంబాబు తెలిపారు. సంఘటన స్థలాన్ని సీఐ రంజితా రెడ్డి పరిశీలించి దొంగతనం చేసిన గుర్తు తెలియని వ్యక్తులను పట్టుకొని బాధితులను ఆదుకుంటామని తెలిపారు.

## కరెంటు షాక్ తో పాడి గేదె మృతి

*తుర్కపల్లి, జూన్ 14 ప్రభాతవార్త*

కరెంటు షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆకుల యాదగిరి కి చెందిన పాడి గేదే మేస్తున్న సమయంలో కరెంటు స్తంభానికి ఉన్న వైరు తెగిపడి ఫినిషింగ్ వైర్ పై పడటంతో పాడి



గేదెకు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదపై ఆధారపడి జీవించే నిరుపేద కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లిందని, సుమారు 1,50,000 పాడి గేదె మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు

# వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన మహిళ

## సకాలంలో స్పందించి మహిళ ప్రాణాలు కాపాడిన విజయపురి టౌన్ పోలీస్

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 14** హైదరాబాద్ కెపిహెచ్బి కి చెందిన జస్విత, వయస్సు 28 సం.. భర్త మరియు అత్తమామల వరకట్న వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుని చనిపోదామని నిర్ణయించుకొని తన యొక్క కారులో ఒంటరిగా ఇంట్లో నుంచి బయలుదేరి మధ్యాహ్నం నాగార్జునసాగర్ చేరుకొని తనతో పాటు తెచ్చుకున్న పాయిజన్ తాగి చివరి నిమిషంలో తన పేరెంట్స్ కి ఫోన్ చేసి, అపస్మారగతిలో కారులో పడిపోయి ఉండగా, తన తండ్రి కెపిహెచ్బి పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగా వారు



విజయపురి పోలీస్ ను అలెర్ట్ చేయగా వెంటనే ఎస్సై సంపత్ మరియు సిబ్బంది సాంకేతిక సహాయంతో తను పడిపోయి ఉన్న స్థలాన్ని గుర్తించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగింది. తరువాత ఆమె తల్లిదండ్రులు సాగర్ చేరుకొని తదుపరి చికిత్స నిమిత్తం తనను హైదరాబాద్ తీసుకొని వెళ్లడం జరిగింది. సకాలంలో స్పందించి తన కూతురు ప్రాణాలు కాపాడిన విజయపురి టౌన్ పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు



**పెద్ద అడిశర్లపల్లి. 14 జూన్ ప్రభాతవార్త :** గుడిపల్లి మండల కేంద్రంలోని, ఇటీవలే అనారోగ్యంతో మరణించిన, కొమిర వెంకటేశ్వర్లు (బ్ర), మరియు పోలే శ్రీనయ్య, కుటుంబ సభ్యులను, బిఆర్ఎస్ మండల నాయకుడు, సిఎస్ ఫౌండేషన్ చైర్మన్, గోలి గిరి, పార్టీ నాయకులతో కలిసి పరామర్శించాడు. వారి యొక్క కుటుంబ సభ్యుల స్థితిగతులను తెలుసుకొని, దశదినకర్మ కార్యక్రమానికి గాను, తనవంతుగా బియ్యం మరియుఆర్థిక సహకారం అందించాడు. మృతుడు శ్రీనయ్య, భార్య క్యాన్సర్ తో, కుమారుడు మానసిక వైకల్యంతో, మరియు మృతుడు కేవిటి కుటుంబం ఆర్థికంగా ఛిద్రమవడం తో ఇరు కుటుంబాలను ఓదార్చాడు. గత కొన్ని సంవత్సరాలుగా, సామాజిక కార్యక్రమాలతో చేయూత నందిస్తున్నగోలి గిరిని, గ్రామ పెద్దలు అభినందించారు. కార్య క్రమంలో, మండల నాయ కులు అరవపల్లి నరసింహ, ఎర్రగిరి, గోలీ రవి, ఈశ్వర్, శ్యాం, రాంబాబు, వెంకట్, నాగరాజు, వంశీ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**సర్టిఫికెట్లు పోయినవి**

దో టి . అభినవ్ రామ్ S/O లింగస్వామి గ్రామం ఉడుతలపల్లి మండలం చండూరు జిల్లా నల్గొండ గారికి చెందిన ఒరిజినల్ **టీ సి నెంబర్ 371586** ఒరిజినల్ **స్టడీ కండక్ట్ అడ్మిషన్ నెంబర్ 255..** నల్లగొండ నుండి చండూరుకు ఆర్టీసీ బస్సులో వస్తుండగా చండూరు పట్టణంలో బస్టాండ్ ప్రాంతంలో పడిపోయినాయి దొరికిన వారు ఈ కింది ఫోన్ నెంబర్ **(9951040829)**కు సంప్రదించగలరని మనవి.

# స్వర్ణకార సంఘం కార్యవర్గ సమావేశం

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 14:*



నల్గొండ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశంని హాలియాలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జిల్లా అధ్యక్షులు. రాచకొండ గిరి అధ్యక్షతన శనివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లాలు, వివిధ మండలాల పట్టణాల స్వర్ణకార సంస్థ సభ్యుల యొక్క సమస్యలపై చర్చించారు. కార్పొరేట్ జ్యూయలరీస్ పట్టణం స్థాయిలో ఏర్పాటు చేయడం వలన స్థానికంగా ఉన్న స్వర్ణకారులు ఇబ్బందులు పడుతున్నారని, ఈమధ్యకాల చాలామంది స్వర్ణకారులు పనులు లేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నదని ఈ సందర్భంగా ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వాలని తీర్మానం చేశారు. జిల్లా స్వర్ణకార సభ్యుల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యల గురించి కొన్ని తీర్మానాలను చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచకొండ గిరి, ప్రధాన కార్యదర్శి గోవర్ధనాచారి, కోశాధికారి కటకం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ విఠలాచారి, రాష్ట్ర కోశాధికారి గొట్టిముక్కుల చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు, కూరెళ్ల మదనాచారి, జిల్లా, ముఖ్య సలహాదారులు కన్నెకంటి సత్యనారాయణచారి హాలియా పట్టణ అధ్యక్షులు, కటకం మురళి చారి , ప్రధాన కార్యదర్శి వల్లెం ప్రశాంత్ రెడ్డి, కోశాధికారి వంగాల శివకుమార్,పట్టణ ఉపాధ్యక్షులు మద్దోజు బ్రహ్మచారి, జిల్లా ఉపాధ్యక్షులు కటకం శంభాయ చారి , జిల్లా సహాయ కార్యదర్శి గుండా రమేష్ మరియ జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శులు వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై తక్కువ ఖర్చుతో భూమిని సాగులోకి తేవడం పట్ల రైతు సంతృప్తి

*పెద్దవూర జూన్ 14 ప్రభాత వార్త*



పెద్దవూర మండల కేంద్రం పరిధిలో ఉన్న రైతు బొడ్డు లింగయ్య పొలంలో కంప చెట్లు, చిన్న చిన్న బండ రాళ్ళు వుండిపోయి వ్యవసాయానికి ఇబ్బందిగా మారింది. దాంతో ఉపాధి హామీ పనులలో భాగంగా పనులు పనులు చేపట్టి అతి తక్కువ కాల వ్యవధిలో చెట్లను తొలగించి, మొద్దులను తీసి తనకు తనపొలం సేద్యం చేసుకోవడానికి అందించిన ఉపాధి హామీ కూలీలకు, అధికారులకు రైతు బోడ్డు లింగయ్య శనివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ చెట్లు చేమలతో అడవిని తలపించేలా ఉన్నా తన పొలంలో ఈసీ కొండయ్య, టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఊర శ్రీను, మేటి శ్రీనివాసచారి ఆధ్వర్యంలో 50 మంది కూలీలతో రెండు వారాలపాటు ఉపాధి హామీ పనులు నిర్వహించి సాగు చేసుకోవడానికి అనుకూలంగా తన పొలాన్ని మార్చినందుకు రైతు కృతజ్ఞతలు తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో ఖరీఫ్ సీజన్ కు సేద్యం చేసుకోవడానికి రైతుకు పొలాన్ని అందించడంతో సదరు రైతు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కర్నాటి వెంకట్ రెడ్డి, రమేష్, జోగు కోటేష్, జోగు రాజు, కర్నాటి శ్రీరామ్ రెడ్డి, పళ్ళ జయపాల్ రెడ్డి, పుష్పలత, పద్మ, రాజేశ్వరి, సాంబయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మిత్రుడికి ఆర్థిక సహాయం అందజేత.



*కోదాడ, జూన్ 14, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ మాధవరావు బ్రహ్మం గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో తోటి ఎల్ఐసి ఏజెంట్లు, సంస్థ ఉద్యోగులు, సిబ్బంది కలిసి రూ. 1,45,000 ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. కాపుగల్లు గ్రామంలోని బ్రహ్మం నివాసానికి వెళ్లి లియాఫీ సంఘం అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన సొమ్మును అతనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వట్టికూటి మల్లేష్, కోశాధికారి సొందుమియా, బ్రాంచ్ మేనేజర్ రమేష్ రెడ్డి, ఏబీఎమ్ రాము, కన్నయ్య, సైదా, ఏడుకొండలు, సుబ్రహ్మణ్యం, రామారావు, వీరారెడ్డి, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా దరఖాస్తు స్వీకరణ

*గరిడేపల్లి,జూన్ 14, ప్రభాతవార్త*

రైతు భరోసా కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్ శనివారం విలేకరులకు తెలిపారు.కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు వానాకాలం 2025 సీజన్ కు రైతు భరోసా కోసం 2025 జూన్ 20 వరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.ఇప్పటికే రైతు భరోసా పొందుతున్న రైతులు బ్యాంకు ఖాతాలు మార్చుకోవాలను కుంటే వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.దరఖాస్తుదారు లు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్స్ లను అందజేయాలని ఆయన తెలిపారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కందాళ



*నేలకొండపల్లి జూన్ 14 ప్రభాతవార్త:*

మంగాపురం తండా గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల నాయకుడు భూక్య సుధాకర్ నాయనమ్మ భూక్య సాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే, అజయ్ తండా గ్రామం కు చెందిన తేజావత్ శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న పాలేరు మాజీ శాసనసభ్యుడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కందాళ ఉపేందర్ రెడ్డి శనివారం మంగాపురం తండా, అజయ్ తండా గ్రామాల లోని మృతుల ఇళ్లకు వెళ్లి మృతుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, సంతాపం తెలిపారు. అనంతరం నేలకొండపల్లిలో కొద్ది సేపు ఆయన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి పిఏసిఎస్అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, షేక్. హుస్సేన్, మహమ్మద్ వాజిద్, కమదన ప్రవీణ్, భూక్యా, భానోత్ శంకర్ , లింగం యలమంద, తెలగొర్ల లింగుస్వామి, మస్తాన్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, జూన్ 14, ప్రభాతవార్త:*

కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న రైతు భరోసా లో భాగంగా పంట పెట్టుబడి సాయం పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు. ఈ మేరకు గ్రామాల్లో రైతు వేదికల్లో ఏఈవోలు రైతులకు సూచిస్తున్నారు. ఈనెల 5 వరకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులు. పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా జిరాక్స్ ప్రజలను దరఖాస్తుకు జత చేసి రైతు వేదికలో ఏఈఓ లకు అందజేయాలి. దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 20 తుది గడువు. రైతు భరోసా పొందుతున్న రైతులు బ్యాంకు ఖాతాను మార్చుకునేందుకు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

## అంకిత భావంతో పనిచేసే వారికే సమాజంలో గుర్తింపు

*మునగాల జూన్ 14 ప్రభాతవార్త*



అంకిత భావంతో పనిచేసే వారికే సమాజంలో గుర్తింపు లభిస్తుందని పోస్టల్ డిపార్ట్మెంట్ ఎస్పీఎం దయాకర్ అన్నారు. పోస్టల్ శాఖ లో గత 45 సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేసి నేడు పదవీవిరమణ పొందిన తాడువాయి ఏబిపిఎంగా నాగార్జునవు బ్రహ్మచారిని శనివారం ఘనంగా సన్మానించారు పోస్టల్ ఉద్యోగంలో సేవలు అందించి ఏకంగా పోస్ట్ బ్రహ్మం గా గుర్తింపు పొందారన్నారు. ప్రతి ఒక్కరూ తమ వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేసిన వ్యుడే ప్రజల ఆదరాభిమానాలు పొందుతారు అన్నారు.బ్రహ్మం నడిగూడెం మండలం తెల్లబెల్లి, మునగాల మండలం ఆకుపాముల తాడువాయి గ్రామాల్లో పోస్టల్ సేవలందించారన్నారు. ఆయా గ్రామాలలో ప్రతి ఒక్కరికి సుపరిచితుడుగా ఉండేవారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంవో అశోక్,బీపీఎం లు వెంకట రెడ్డి, హరి, సందీప్, దివ్యశ్రీ, మోతిలాల్, సనీల్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు విడుదల



*నడిగూడెం, జూన్ 14, ప్రభాతవార్త:*

ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో అవుట్ సోర్సింగ్ పద్ధతి లో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగుల కు మూడు నెలలు గా జీతాలు రాక కుటుంబ పోషణ కష్టం గా మారుతున్న సమయం లో శనివారం ఉద్యోగులకు ప్రభుత్వం మూడు నెల ల జీతాలు విడుదల చేయడం తో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. తేజ ఏజెన్సీ ఆధ్వర్యంలో పెండింగ్ జీతాల విడుదల కు కృషి చేసిన కోదాడ డివిజన్ అధ్యక్షులు కాసాని శివ కృష్ణ ను నడిగూడెం మండల కేంద్రం లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సన్మానించారు.ఈ కార్యక్రమం లో వీరబాబు, లక్ష్మి నారాయణ, యాకుబ్ పాషా, మందుల గోపి, భార్గవ్, మైసూర్, రాకేష్, శేఖర్,సాయి, వినోద్, గణేష్ పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం.

*కోదాడ, జూన్ 14, ప్రభాతవార్త:*



ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్త దాతలు ముందుకు వచ్చి ప్రాణదా తలుగా నిలవాలని స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నీల సత్యనారాయణ అన్నారు. శనివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా తిరుమల హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారము అవుతామని, యువతీ యువకులు రక్తదానం చేసేందుకు తప్పక ముందుకు రావాలన్నారు. అనంతరం ఆపదలో ఉన్నవారికి అత్యధిక సార్లు రక్తం అందించి ప్రాణదాతలుగా నిలిచిన షేక్ నజీర్, ఒరుగంటి కిట్టులను శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి ట్రస్ట్ అధ్యక్షులు నీల సత్యనారాయణ, పైడిమర్రి వెంకటనారాయణ, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారు గంట్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులు కాటేపల్లి నరసింహారావు, పత్తి నరేందర్, వెంపటి వెంకటరమణ, రామ్మూర్తి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## కరపత్రాల ఆవిష్కరణ



*నడిగూడెం, జూన్ 14, ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈ నెల 15న కోదాడలో నిర్వహిస్తున్నందున మండల పరిధిలోని ఆర్యవైశ్యులందరూ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం నడిగూడెం శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తోపాటు పలువురు రాష్ట్ర, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరు వెంకటేశ్వర్లు ,రేపాల పురుషోత్తం ,గజ్జి అప్పారావు,వందనకు మోహన్ రావు, సూర్యప్రకాశరావు, కొండా వెంకన్న, వందనపు దయాకర్ , దివ్వెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి విస్తరింప చేయాలి

*నడిగూడెం, జూన్ 14, ప్రభాతవార్త:*



యూపీ ఏ ప్రభుత్వంలో వామపక్షాలు, పోరాడి సాధించుకున్న గ్రామీణ,ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని, ఉపాధి పనులను వ్యవసాయ రంగానికి విస్తరించాలని రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఉపాధి హామీ కూలీలతో చేపట్టిన పంటకాలవ మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి హామీ పనులతో పంట కాలువలకు మహర్దశ వచ్చిందని, దీని ఫలితంగా చివరి భూములకు నీరు అందుతాయని, సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునేందుకు ఉపాధి హామీ పనులను వ్యవసాయ పనులకు విస్తరించాలని, వ్యవసాయ పనిముట్లపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ఎత్తివేయాలని, రైతాంగానికి అవసరమైన ఎరువులు విత్తనాలు సబ్సిడీపై అందించి రైతులను ఆదుకోవాలని రైతులు, రైతు సంఘం నాయకులు వీరాంజనేయులు కోరారు.

## ముమ్మరంగా రహదారి విస్తరణ పనులు

*నడిగూడెం, జూన్ 14, ప్రభాతవార్త:*



మండలంలోని కాగిత రామచంద్ర పురం నుండి బరాకత్ గూడెం వరకు రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సింగిల్ రోడ్డు కావడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఈ రహదారి గుండా వాహనాలు ప్రయాణించే సంఖ్య పెరిగింది. దీంతో రహదారి విస్తరణ పనులు చేపట్టారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు నిధులు మంజూరు చేయించడంతో పనులు వేగవంతం చేశారు. ఈ రహదారి ఉండ ఖమ్మం, కూసుమంచి, నాయకన్ గూడెం తదితర ప్రాంతాలకు వాహనాలు ప్రయాణిస్తున్నాయి. దీంతో రద్దీ పెరిగింది. మునగాల, నడిగూడెం, చిలుకూరు మండలాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు ఈ రహదారి గుండానే ఖమ్మం వెళ్లి వస్తుంటారు. వాహనాల రాకపోకల సంఖ్య పెరగడంతో సింగిల్ రహదారి పై ప్రయాణము ప్రాణాంతకంగా మారింది. ఈ క్రమంలో రహదారిని విస్తరిస్తున్నారు. ప్రయాణికులకు మరింత సౌకర్యం కలగనుంది. సాధ్యమైనంత తొందరలో విస్తరణ పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆదేవిధంగా రత్నవరం నుండి నడిగూడెం వరకు రహదారి విస్తరణ పనులు కూడా కొనసాగుతున్నాయి.

# నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తు బిల్లులు చెల్లించాలి

ఆత్మకూరు(ఎం), జూన్ 14 (ప్రభాతవార్త:

ఉచిత విద్యుత్తు పెండింగ్ బిల్లులను సత్వరమే చెల్లించాలని నాయీ బ్రాహ్మణసేవా సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద జూన్ 17న చలో హైదరాబాద్ ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 02 ప్రకారంనాయీ బ్రాహ్మణులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం కింద సుమారు రూ.40 వేల బిల్లులకు పైన క్షౌర వృత్తిదారుల సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్తు పథకం ద్వారా ఉపాధి పొందుతున్నమన్నారు. ఈ పథకానికి సంవత్సర కాలం నుండి ప్రభుత్వం సకాలంలో పెండింగ్ బిల్లులను సబ్సిడీ విద్యుత్ శాఖకు చెల్లించకపోవడంతో అట్టి పెండింగ్ బిల్లులు పెరిగిపోవడంతో విద్యుత్ అధికారులు వృత్తిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్ని, పెండింగ్ బిల్లులు కట్టని యెడల కనెక్షన్ తొలగిస్తామని బెదిరిస్తున్నారు. కావున వెంటనే సంవత్సర కాలం నుండి పెండింగ్లో ఉన్న విద్యుత్ బకాయిలను ప్రభుత్వం



వెంటనే చెల్లించాలని కోరుతూ మోడ్రన్ సెలూన్ల ఏర్పాటు చేయాలని అన్నారు. వృత్తిదారులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి నాయి బ్రాహ్మణునికి వృద్ధాప్య పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రాజీవ్ యువ పథకాలను నాయి బ్రాహ్మణ నిరుద్యోగ యువతీ యువకులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు రాచమల్ల సత్తయ్య, రాచమల్ల కృష్ణ, బండి నరేష్, ఆత్మకూర్ టౌన్ అధ్యక్షుడు రాచమల్ల బలరాం, రాచమల్ల జగన్, రాచమల్ల నర్సింహ, రాచమల్ల రవి, ఎపురి బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

ఆత్మకూరు(ఎం), జూన్ 14 (ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మండల కాంగ్రెస్ నాయకులు శనివారం భూమి పూజ నిర్వహించారు. మండల కేంద్రానికి మొదటి దశలో 42 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవగా...మొదటి దశ లబ్ధిదారులు రాగిరు రాములమ్మ భర్త అంజయ్య, కందడి ఇందిర భర్త లక్ష్మారెడ్డిల ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగానీ మల్లేశం గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పైల్ల దామోదర్ రెడ్డి, రంగ స్వప్న స్వామి, నోముల యాదగిరి, వేముల గణేష్, తవిటి వనజ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారావు సేవలు అభినందనీయం

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి.

త్రిపురారం. (ప్రభాతవార్త:



మండలంలోని పెద్ద దేవులపల్లి లో గల డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ ప్లాంట్ హెడ్ గా పనిచేస్తున్న కృష్ణారావు సేవలు అభినందనీయమని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక రెడ్డిస్ లాబ్స్ ఆవరణలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదయ్య ఆధ్వర్యంలో జరిగిన కృష్ణారావు సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ గత 8 ఏళ్లగా ల్యాబ్స్ హెడ్ గా పనిచేస్తూ కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు వారి సంక్షేమం కొరకు ఎంతో కృషి చేసిన ఆయన కార్మికుల వేతన సవరణపై 3 ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లతో పాటు వారి సమస్యల పరిష్కారంలో ఉన్నతాధికారులతో చర్చించి న్యాయం జరిగేలా చూశారన్నారు.ఆయన బదిలీపై వైజాగ్ వెళ్లడం తో హెచ్ ఆర్ మేనేజర్ రవికుమార్ తో కలిసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లాబ్స్ సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు వంశీకృష్ణ, అంజయ్య, రామకృష్ణ, దేవేంద్ర, , ఏ శ్రీనివాస్, కళ్యాణ్ గోపాల్, సింగం సైదులు, రాముడు సత్యనారాయణ, రామక ృష్ణ,చా మంతి, ప్రసాద్ వెంకటేశ్వర్లు తదితరులున్నారు

## మృతుడి కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం గోపాల్ రెడ్డి

రామన్నపేట, జూన్ 13 (ప్రభాతవార్త:



నీర్నెంల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సుర్వి స్వామి(వాటర్ ప్లాంట్) శనివారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కల్పించి అనంతరం తక్షణ సహాయం కింద పదివేల రూపాయలను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ, మండల నాయకులు చల్ల సత్య ప్రకాష్, మాజీ వార్డ్ సభ్యులు నాగటి మహేష్, యువజన నాయకులు సుర్వి శివ కుమార్, చిప్పలపల్లి రామచంద్రం, బెల్లం సత్తయ్య, ముత్యాల శివ, చల్లా ఆనంద్,చల్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానం తో సమానం

### రెడ్ క్రాస్ సేవలు గ్రామస్థాయిలో కొనసాగాలి

భువనగిరి రూరల్ జూన్ 14 (ప్రభాతవార్త



:ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ సేవసంస్థ ఆధ్వర్యంలో శనివారం రాజభవన్ లో రక్తదాన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ రక్తదాన ఆవశ్యకత ను గుర్తించి రెడ్ క్రాస్ చేస్తున్న సేవల లో భాగంగా తలసేమియా వ్యాధిగ్రస్తులకు వారు అందిస్తున్న సేవల గురించి కొనియాడారు. రాష్ట్రం లోని ప్రతి జిల్లాలో బ్లడ్ బ్యాంక్ కేంద్రం ఏర్పాటు చేయాలని అందుకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా రక్తదానం చేసే వారిని ప్రోత్సహిస్తు శిబిరాలను ఏర్పాటు చేస్తూ సేవా కార్యక్రమాలలో ముందుండి నడిపిస్తున్న నద్ది వెంకటరెడ్డిని గవర్నర్ జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో రెడ్క్రాస్ రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్,ప్రధాన కార్యదర్శి శ్రీరాములు,భవాని శంకర్,ఓ.ఎస్. రెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి,యాదాద్రి జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ లక్ష్మీ ృ నరసింహ రెడ్డి, ఎంసీ మెంబర్ మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ డి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త




## రహీంఖాన్ గూడ గ్రామ వాసికి దళిత రత్న

బీబీనగర్, జూన్ 14 (ప్రభాతవార్త



:మండలంలోని రహీం ఖాన్ గూడ గ్రామానికి చెందిన దర్శనం బొబ్బిలి దళిత రత్న అవార్డు వరించింది. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఐక్యవేదిక సంఘ ఉపకులాల అధ్యక్షులు చింతల రాజలింగం వర్కింగ్ చైర్మన్ ఐటుక రాజు చేతుల మీదుగా దళిత రత్న అవార్డు ను దర్శనం బొబ్బిలి అందుకున్నారు. ఈ సందర్భంగా దర్శనం బొబ్బిలి మాట్లాడుతూ జాతి అభ్యున్నతకు కృషి చేస్తున్నందుకు గాను ఈ అవార్డు ఇవ్వడం తో నాపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అవార్డు అందించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా ఈదమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

భువనగిరి రూరల్ జూన్ 14 (ప్రభాతవార్త



:రజకుల ఆరాధ్య దైవమైన ఈదమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం భువనగిరి చెరువు కట్ట ఆలయం వద్ద శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధోబీ వాడనుండి బైండ్ల,కుమ్మరి వాళ్ల ఆధ్వర్యంలో కులం బోనం ఘటంకుండా తీసుకొని రజకులందరూ పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించారు, ఈ సందర్భంగా జోగు కళ్యాణ మహోత్సవం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రత్నాపురం శ్రీశైలం, చల్లగురుగుల రఘుబాబు, నీలం రమేష్, రత్నాపురం బలరాం, ముదిగొండ వెంకటేష్, నీలం లక్ష్మీ ృనారాయణ, బండారి శంకర్, మైలారం లింగం, నీలం పెంటయ్య, రత్నాపురం శ్రీరామ్, బండారి వెంకటేష్, తునికి విజయ్,రత్నాపురం నరసింహ,నీలం నరసింహ, దోసపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత

ఆత్మకూరు(ఎం), జూన్ 14 (ప్రభాతవార్త:

మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన ఆవనగంటి నరేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబాని పరామర్శించి ప్రగడ సానిభూతి తెలియజేస్తూ కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదిప రెడ్డి సహకారంతో కూరెళ్ల తాజామాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో రూ.10000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష,కార్యదర్శులు ఎరుకల స్వామి గౌడ్, గడ్డం అశోక్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం, కాంగ్రెస్ గ్రామ శాఖ కార్యదర్శి ఘనగాని శ్రీనివాస్, నాయకులు నెమ్మాని బిక్షం, భాషబోయిన యాద మల్లయ్య, పాండు, నరేష్, శంకరయ్య, బుగ్గయ్య, బూరుగు భాషయ్య, నర్రముల నరసయ్య, జంజీరాల సోమయ్య, ఆవనగంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఫార్ములా ఈ కార్ రేసుపై విచారణ కక్ష సాధింపులే..

**ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు సిఎం డైవర్ట్ పాలిటిక్స్**

**...మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరితా నగేష్**

*మర్రిగూడ,14జూన్,ప్రభాతవార్త:*

ఫార్ములా ఈ కార్ రేసుపై విచారణ కక్ష సాధింపులేనని,ప్రజలను తప్పుదోవ పట్టించడానికి విచారణ పేరు మీద సిఎం రేవంత్‌రెడ్డి డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని నామాపురం మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరితా నగేష్ అన్నారు.ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫార్ములా ఈ కార్ రేసు అంశంపై జరుగుతున్న విచారణను తీవ్రంగా ఖండించారు.ఈ విచారణలు బిఆర్ఎస్ నాయకుడు కెటిఆర్‌పై రేవంత్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలే అని వ్యాఖ్యానించారు.ఫార్ములా ఈ కార్ రేసు ద్వారా రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు



ఆకర్షితమయ్యాయని,అమర్‌రాజా బ్యాటరీ లాంటి ప్రముఖ సంస్థలు కూడా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చాయన్నారు.ఈవెంట్ ద్వారా తెలంగాణ ఖ్యాతి అంతర్జాతీయంగా విస్తరించిందని,కానీ ఇప్పుడు ఆ ప్రయోజనాన్ని తుంచేసేలా తప్పుడుకోణంలో విచారణలు జరపడం బాధాకరమన్నారు.మరోవైపు సిఎం రేవంత్‌రెడ్డి ఇటీవల కోట్లాదిరూపాయలు ఖర్చు చేసి నిర్వహించిన అందాలపోటీవల్ల రాష్ట్రానికి ఏ ప్రయోజనం జరిగిందో ప్రజలకు తెలియజేయాని అన్నారు.పైగా ఆ ఈవెంట్ సందర్భంగా జరిగిన అసభ్య సంఘటనలవల్ల తెలంగాణ పరువు ప్రపంచవ్యాప్తంగా నశించిందని,ఆయన సన్నిహితులు మహిళలతో ప్రవర్తించిన తీరుపై ఇప్పటికీ సమాధానం లేదని సరిత నగేష్ మండిపడ్డారు.రేవంత్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ పార్టీకానీ, కెసిఆర్,కెటిఆర్‌లు ఏమాత్రం భయపడరని,మేము ప్రజల పక్షాన నిలబడి ప్రతిపక్షంగా నిరంతరం పోరాడుతూనే ఉంటామని తెలిపారు.ఇప్పటికైనా ఈ డైవర్ట్ పాలిటిక్స్ మానేసి రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమంవైపు దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ ప్రతినిధులు,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌కి అడుగులు వేస్తున్న దేశం

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**

*నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త*

వికసిత్ భారత్ వైపు దేశం ముందడుగు వేస్తుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం 11 ఏళ్ల మోది పాలన కార్యక్రమానికి వరంగల్ జిల్లా కో కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడి చేసిని అభివృద్ధి పథకాలు, సాధించిన ఆర్థిక ప్రగతి పాలనను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామ గ్రామాన మోది ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యుల సంఖ్య ప్రకారం ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలన్నారు. 140 కోట్ల మంది భారతీయుల ఆశీస్సులతో, అందరి భాగస్వామ్యంతో మన దేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచిందని, సబ్కాసాథ్, సబ్కా వికాస్, సబ్కా




విశ్వాస్, సబ్కా ప్రయాష్ అనే సూత్రాలతో నడుస్తున్న ఎన్‌డీఏ ప్రభుత్వం వేగంతో పాటు సున్నితత్వంతో మార్పులు తీసుకువచ్చిందన్నారు. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభివృద్ధి వరకు ప్రజలకు సంబంధించిన అందరిని కలుపుకొని పోయేతత్వంతో సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు. మా సమిష్టి విజయానికి మేం గర్విస్తున్నామని, అదే సమయంలో వికస్ భారత్‌ను నిర్మించడానికి ఆశ, విశ్వాసం, సకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. దేశంలోని పలు రంగాలలో తీసుకువచ్చిన మార్పుల వివరాలను వెల్లడిస్తూ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు, వికాస్‌వాద్‌ను ప్రధాన స్రవంతిలోకి మోడి తీసుకువచ్చారని, ఇదిరాజకీయ చర్చ, 2014లో భారత్ ప్రధానిగా నరేంద్రమోడి ప్రదవీ బాధ్యతలు తీస్వకరించినప్పటి నుండి దేశం తన ప్రతి విధానానికి మార్గదర్శకంగా ఉందని అన్నారు. ఎన్డీఏ హయాంలో దేశంలోని 81 కోట్ల మందికి పైగా ప్రజలు ఉచితంగా ఆహార ధాన్యాలు, (రేషన్‌బియ్యం) పొందుతున్నారు. 15 కోట్ల ఇళ్లకు పైగా నల్లా నీటి కనెక్షన్లు వచ్చాయి. అర్హులైన నిరుపేదల కోసం 4 కోట్ల ఇళ్ల నిర్మించాం. దేశవ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించాం, 68లక్షల వీధి వ్యాపారులకు రుణాలు ఇచ్చాం. స్మార్టప్స్, చిన్న వ్యవస్థాపక సంస్థలకు ఏకంగా 52.5 కోట్ల రుణాలు ఇవ్వడంతో పాటు కరోనా సమయంలో 20 కోట్ల మంది మహిళలకు పలు పథకాల ద్వారా నగదు సహాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పదాధికారులు, నర్సంపేట నియోజకవర్గ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చా అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే దొంతి భూమి పూజ

*నెక్కొండ, జూన్ 14, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ కార్య క్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని వారికి ఇందిరమ్మ లబ్ధిదారు పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ గృహం అందించడం జరుగుతుందని, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, అంజనేయ దేవాలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేని కలిసిన మదర్ థెరిస్సా మహిళా మండలి కమిటి

*నల్లబెల్లి, జూన్ 14, ప్రభాతవార్త*

నల్లబెల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన మదర్ థెరిస్సా మహిళా మండలి కమిటి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, మండల యూత్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏడకుల సంపత్‌రెడ్డి, జిల్లా మునేందర్, జంగిలి మోహన్, అజ్మీర తిరుపతి, బత్తిని మహేషన బైకాని కోటి, వైనాల పవన్, రాజు పాల్గొన్నారు.






## సేవా కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో మేలు



*గట్టుప్పల్,14జూన్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ గ్రామంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో సేవా కార్యక్రమాల్లో భాగంగా పాఠశాలకు అవసరమైన కంప్యూటర్‌తోపాటు పేద విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను శనివారం దాత చెరిపల్లి శ్రీనివాస్ కుమారుడు అశ్విన్ అందజేశారు.పదవ తరగతి విద్యార్థి అయిన అశ్విన్ తన స్వంత నిధుల సేకరణతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ కమిటీ సభ్యులు హాజరై అభినందించారు.పాఠశాల కమిటీ అధ్యక్షులు ఇడం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని,ప్రతి ఒక్కరూ సేవా ధృక్పథంతో ముందుకు రావాలని కోరారు.దాత చెరుపల్లి అశ్విన్‌కు పాఠశాల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు

**...బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరకు లింగంగౌడ్**

*మర్రిగూడ,14జూన్,ప్రభాతవార్త:*



ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన డీలర్‌నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలని,నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చెరకు లింగంగౌడ్ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ట్యాగ్ ఉన్న బస్తాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు.విత్తన బస్తాపై,ప్యాకెట్‌లపై గడువుతేదీ,రకం పేరు,లాట్ నెంబర్‌లు చూసుకోవాలన్నారు.కొనుగోలు బిల్లుతోపాటు విత్తన రకం,గడువుతేదీ ఉండేలా డీలర్ సంతకంతో కూడిన రశీదు తీసుకోవాలని తెలిపారు.విత్తన కొనుగోళ్లలో రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.డీలర్లు చెప్పే ఆఫర్లు,మాయమాటలను నమ్మి మోసపోవద్దని,విత్తనాలు పెట్టిన తరువాత కూడా రసీదులు,ఖాళీ ప్యాకెట్లు భద్రపరుచుకోవాలన్నారు.

## రైతులకు వెంటనే రైతు భరోసా డబ్బులు ఇవ్వాలి

*నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త*

గత సీజయస్‌లో రైతు భరోసా ఇవ్వని రైతులకు వెంటనే రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. శనివారం నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎండాకాలం సీజన్‌లో రైతులకు రైతు భరోసా కేవలం 3 ఎకరాలకు లోపు ఉన్న రైతులకే కొందరికి మాత్రమే రైతు భరోసా వేశారని ఇప్పుడు వానాకాలం సీజన్ మొదలు అవుతుందని గతంలో రైతు భరోసా ఇవ్వని రైతులకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతు బందును సమయానికి రైతు ఖాతాలో వేసి రైతులను ఆదుకున్నారని నేటి ముఖ్యమంత్రి ఒక సీజన్ రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేశాడని అదేవిధంగా గత సీజన్‌లో కొంత మంది రైతుకు వేసి చాలా మంది రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని ఆరోపించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా బాకి ఉన్న రైతులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, మోతె జైపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, కోమల్ల గోపాల్‌రెడ్డి, బండారి రమేషన, మోటూరి రవి, కొడారి రవి, తాళ్లపల్లి రాంప్రసాద్, భూక్య వీరన్న, కడారి కుమారస్వామి, కందుల రాజిరెడ్డి, లకిడే రాజేశ్వరరావు, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, వళ్లల కర్ణాకర్, చిన్నపెల్లి నరసింహం, అల్లి రవి, పత్రి కుమారస్వామి, మంచిక దేవేందర్, మర్ధ నవిన్, శ్రీకాంత్, చిప్పు రాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం దళిత బహుజనులు ఐక్యం కండి

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ....!!**

**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 14** కేతేపల్లి మండల కేంద్రంలో కె.వి.పిఎస్ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరించారు ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక కృష్ణ మాట్లాడుతూ కట్టంగూరు మండల కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి డిమాండ్ చేశారు,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చి దేశంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు పరచాలని కుట్ర చేస్తా ఉంది ఇలాంటి కుట్రలను తిప్పి కొట్టడం కోసం దేశంలోని దళిత బహుజనులంతా ఐక్యంగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు,ఇప్పటికే బిజెపి



పాలిస్తున్నటువంటి రాష్ట్రాల్లో దళితులపై దాడులు ఎక్కువైనాయని ఆరోపించారు,గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని దళిత విద్యార్థులను అవమానపరిచే విధంగా మాట్లాడడం దారుణమైన విషయం అని అన్నారు ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు వంగూరు వెంకన్న,మండల నాయకులు పెరికే మల్లయ్య, రవితేజ, స్టాలిన్ కెవిపిఎస్ మండల కమిటీ సభ్యులు కోదాటి లూవీస్,నామ మంగమ్మ, బోయిల్ల మరియా పాల్గొన్నారు.

## హైవేల వెంట ఉన్న దాబాల యజమానులు పోలీసుల నిబంధనలు పాటించాలి

**హోటల్స్ దాబాల పరిసరాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి..**

**దాబాలు హోటల్స్లలో ఆ సాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు..**

**వాహన యజమానులను గైడ్ చేయటానికి సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవాలి..**

**అనుమానిత వ్యక్తులు వాహనాలు దాబాల వద్దకు వచ్చినప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి.**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**




*నల్లగొండ ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త:*

జిల్లాలో హైవేల వెంట ఉన్న హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ల నిర్వహకుల యజమానులు పోలీసు ల సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని హైవే ల వెంట ఉన్న హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ల నిర్వహకుల యజమానులతో సమావేశం నిర్వహించారు. దాబాలు, హోటల్స్ ల యజమానుల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. వారితో మాట్లాడుతూ ప్రతి హోటల్, దాబాలో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దొంగతనాలు, నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతా యని సీసీ కెమెరాల ప్రాముఖ్య తను వివరించారు. అలాగే హోటల్స్, దాబాలు వద్ద వాహనదారులు ఆగే సమయంలో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నియంత్రణకు హైవే పైన వాహనాలు నిలపకుండా, హోటల్స్ వద్ద సరైన పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. వాహనాల రాంగ్ రూట్ ప్రయాణ నియంత్రణకు హోటల్స్ వద్ద సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలని...వాహనదారులకు తగు సూచనలు తెలియ జేయాలని సూచించారు. దాబాలు వద్దకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పోయే వాహన దారుల వివరాలు తీసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ ప్రతి రోజు తెలియజేయాలని అన్నారు. ఎవరి మీదైనా అనుమానం వస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. దాబాలు, హోటల్స్ లో మద్యం, గంజా విక్రయించడం, సేవించడం వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి హోటల్, దాబాలో మద్యం సేవించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా ఇతర ప్రాంతాల నుంచి మద్యం గంజా ఇతర మత్తు పదార్థాలు తీసుకొని వచ్చి సేవిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ కి గాని ,డయల్ 100 కి సమాచారం అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, యస్బి సీఐ రాము, యస్.ఐ సైదులు, హోటల్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అభినందనీయం.

**జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి.**

**నిడమనూరు ప్రభాతవార్త జూన్ 14** నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టి ప్రోలు యాదగిరి బంకాపురంలో మాట్లాడుతగ్రామంలో 74 మజ్జిగ పంపిణీ చేసిన అమ్మ నాన్న ఫౌండేషన్ అభినందనీయమని అన్నారు బంకపురం గ్రామానికి చెందిన నిడమనూర్ మోడల్ హైస్కూల్లో ఎస్ఎస్సి ఫలితాల్లో ర్యాంకు సాధించిన బండారు పూజిత, హైస్కూల్లో సాధించిన బూడిద కీర్తన, గురుకుల కళాశాలలో సెకండ్ ఇయర్ లో 980 మార్కులు సాధించిన ఋషి పావని లకు ఒక్కొక్కరికి 10,000/ రూపాయలు చొప్పున. భవిష్యత్తు చదువుల నిమిత్తం నగదు ప్రోత్సాహము అందజేయడం జరిగింది. వికలాంగుడికి అది చూపి అతనికి పారితోష్కం అందజేశారు అనంతరం మజ్జిగ పంపిణీదాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాయపాటి పేరయ్య, శ్రీనివాసరావు, గుండా లింగయ్య, బండారు రామయ్య, సత్యనారాయణ ఇతరులు పాల్గొన్నారు.



## త్రివిధ దళాల సైనికులకు మనం సైతం దేశం కోసం ర్యాలీ

*నిడమనూరు ప్రభాతవార్త జూన్ 14*




నిడమనూరు మండల కేంద్రం లో పార్టీలకు కుల మతాలకు అతీతంగా, యువకులు, మేధావులు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, జాతీయ జెండాలు పట్టుకొని, ర్యాలీ తీస్తూ మనం సైతం దేశం కోసం త్రివిధ దళాల సైనికుల కోసం, వందనాలు, నినాదాలు శనివారం నిడమనూరు పట్టణంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎదుళ్ల వినిల్ రెడ్డి , వెంకట్ నారాయణ రెడ్డి, బాలకోటి రెడ్డి శేఖర్ రెడ్డి, బత్తుల సూరయ్య బొల్లం శ్రీనివాస్, ఉన్నం ఈశ్వర్, సాయి,విజయ భాస్కర్, చాపల వెంకటరెడ్డి, అట్టెం రవీందర్, సైదులు, మహేష్ పులేటి, మహేష్ శంకర్, శివ కృష్ణ, సోమ రపు శ్రీనివాస్ తుకారం తదితరులు పాల్గొన్నారు.




## నేడు బర్కతి కథల పుస్తకావిష్కరణ

*చిట్యాల రూరల్, జూన్ 14, ప్రభాతవార్త :*




చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుడు, కవి, రచయిత డాక్టర్ సాగర్ల సత్తయ్య రచించిన **బర్కతి** కథల పుస్తకాన్ని నేడు (ఈనెల 15న) నల్లగొండలోని యూటీఎఫ్ భవన్ లో ఉదయం 10 గంటలకు ప్రముఖ సాహితీవేత్తలు, గ్రంథావిష్కర్త డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ముఖ్య అతిథి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఆవిష్కరించ నున్నారని సృజన సాహితీ సంస్థ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనంద్, పుస్తకావిష్కరణ సమన్వయ కర్త బండారు శంకర్ శనివారం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు మేరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ తండు కృష్ణకౌండిన్య, డాక్టర్ పగడాల నాగేందర్, శీలం భద్రయ్య హాజరుకానున్నారని, జిలాల్లోని కవులు, రచయితలు, కళాకారులు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి

*పెద్దవూర జూన్ 14 ప్రభాతవార్త*

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని ఏవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ జానారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పెద్ద వూర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ జానారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్య తో పాటు మెరుగైన సౌకర్యాలను కల్పించి విద్యా ప్రమాణాలు పెంచాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలన్నీ ప్రారంభమైనాయని, ప్రారంభం నాటికి విద్యార్థులకు అందాల్సి న ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు స కాలంలో అందించాలన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉందని గుర్తు చేశారు. పాఠశాలలు పునః ప్రారంభప్రభ అయ్యేనాటికి పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉపాధ్యాయుల రేషియోని మైంటైన్ చేయాలని నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు సకాలంలో అందించాలని, డే స్కాలర్స్ కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించాలని ఏబీవీపీ విజ్ఞప్తి చేస్తుందని చెప్పారు.

## కెవిపిఎస్ జిల్లా తరగతులను జయప్రదం చేయాలి

*పెద్దవూర జూన్ 14 ప్రభాతవార్త*



ఈనెల 22, 23వ తేదీలలో కట్టంగూర్ మండల కేంద్రంలో నిర్వహించే కెవిపిఎస్ జిల్లా తరగతి త ర గ త ు ల న ు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. శనివారం కట్టంగూర్ మండల కేంద్రంలో నిర్వహించే కెవిపిఎస్ జిల్లా తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగర్జున, దొరెపల్లి మల్లయ్య, మండల నాయకులు దుబ్బ పరమేష్,చుక్క రమేష్, తరి రామకృష్ణ, వూర ప్రభాకర్, ఈదయ్య.. తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం" కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త జూన్ 14** శనివారం ఆమె రైతు నేస్తం కార్యక్రమం ఏర్పాటు విషయమై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు ఆధునిక పంటల సాగు, పంటల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతికత ద్వారా వ్యవసాయ సాగు, తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికప్పుడు అందించే సూచనలు, సలహాలు ,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలపై రైతులకు తెలియజేసేందుకు గాను ఈనెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి"రైతు నేస్తం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న "రైతు నేస్తం" కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులందరూ వీక్షి ంచి సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలోఅవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నల్గొండ జిల్లాలో 140 రైతు వేదికలు ఉండగా,ప్రస్తుతం 32 రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ విధానం అందుబాటులో ఉందని,ఈనెల 16 న మరో 62 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ విధానం ప్రారంభం కానుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి "రైతు నేస్తం" ద్వారా అందించే సూచనలు, సలహాలను రైతులందరూ విని సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం తోపాటు ,అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని, మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా రైతు వేదికల పరిధిలోని రైతులు కనీసం 250 మంది సిద్ధంగా ఉండేలా జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రైతు వేదికను పండగ వాతావరణంలో మామిడి తోరణాలు ,కొబ్బరి ఆకులు,పూలతో అలం కరించాలని చెప్పారు .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఏ రైతు వేదిక లో ఉన్న రైతులతోనైనా ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉన్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రతి రైతు వేదికలోతప్పనిసరిగా మండల స్థాయి అధికారి హాజరుకావాలని, జిల్లా వ్యవసాయ అధికారి, సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో కలిసి ముందే ప్రణాళిక సిద్ధం చేసుకో వాలన్నారు. తహసిల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ,మండల విద్యాధి .కారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. అదనపు కలెక్టర్ లు,ఆర్డీవోలు, వారికి అందుబాటులో ఉన్న రైతు వేదిక లో "రైతు నేస్తం" కార్యక్రమానికి హాజరు కావాలని, తను ఒక రైతు వేదికలో హాజరవుతానని కలెక్టర్ తెలిపారు."రైతు నేస్తం" కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు ఆహ్వానించాలని చెప్పారు. రైతులు 16 న నిర్వహించే "రైతు నేస్తం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి భూత్ స్థాయి నుండి పనిచేయాలి

### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు



**నల్గొండ టౌన్ జూన్ 14, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లాలో బూత్ స్థాయి నుండి కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ పాటిష్టతకు పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు కోరారు శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాహుల్ గాంధీ సూచన మేరకు జిల్లాలోని అన్ని మండల కమిటీలు బూత్ కమిటీలు నూతనంగా వేసి పార్టీకి నిరంతరం సేవ చేసే విధంగా ఉండాలని అన్నారు. కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని నిస్వార్ధంగా పార్టీ కోసం పని చేస్తూ ఉండాలని గుర్తింపు దానంతట అదే వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తలకు కూడా మంచి గుర్తింపు వస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని నిరంతరం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పనిచేయాలని ప్రజల నుండి మంచి గుర్తింపు పొందాలన్నారు. అనంతరం జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడాలని రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నీరసించాలని అన్నారు. పట్టణంలోని భాస్కర్ టాకీస్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని చూస్తుందని కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎంతకైనా పోరాడుతుంది అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని అటువంటి రాజ్యాంగాన్ని మార్చాలని అనుకోవడం అవివేకం అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ అందజేస్తున్న సన్న బియ్యంతో వండిన భోజనాన్ని స్థానిక కాంగ్రెస్ కార్యకర్త వడ్డేపల్లి కాశీరాం నివాసంలో భుజించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అన్నారు. ధనవంతులు పేదలు ఒకే విధమైన అన్నాన్ని తినడం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి పరిణామం అన్నారు. సన్న బియ్యానికి రాష్ట్రంలో మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా, గాజుల సుకన్య, నిర్మలా రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగమణి రెడ్డి, కార్యదర్శి జాను, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాత, జానకి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరాజ్య లక్ష్మి, సూరెడ్డి సరస్వతి, కార్యదర్శి పోలేపల్లి రుద్రమ్మ, లలిత జ్యోతి, నల్గొండ పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, వివిధ మండలాల అధ్యక్షులు స్వరూప రెడ్డి, పందిరి రాధా, ధనావత్ పద్మ, శామల, సువర్ణ వివిధ మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

### జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం





**కట్టంగూర్, జూన్ 14, ప్రభాతవార్త** క్రీడా పోటీల ద్వారా క్రీడాకారులలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ఐక్యతను పెంపొంది స్తాయని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం కట్టంగూర్ మండల కేంద్రంలో జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి దోహాద పండుతాయని, దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్ పాడుచే చేసుకోవద్దన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదుగాలని ఆకాంక్షి ంచారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని, ప్రతిభ చాటిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కట్టంగూర్ మండల కేంద్రంలోక్రీడాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వీరేశం హామీ ఇచ్చారు. జిల్లా స్థాయి టోర్నమెంట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మాజీ సర్పంచులు గద్దపాటి దానయ్య, పులిగిల్ల అంజయ్య, మాజీ ఎంపీటీసీలు ఐతగోని నర్సింహ్మా, గట్టిగొర్ల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, గుండు శేఖర్, ఎరుకల శశి కుమార్ గౌడ్, ఐతగోని సైదులు గౌడ్, కొంపెల్లి శ్రీకాంత్ గౌడ్, ఆకుల సోమేశ్వర్, తండు గిరిబాబు, చిక్కుల లింగయ్య, పాల్గొన్నారు.




# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల పోస్టర్ ఆవిష్కరణ

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ టౌన్ జూన్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల నల్గొండ పట్టణంలోని చర్లపల్లి యందు 2025 26 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం కావడం జరిగింది. ఇందుకు సంబంధించిన గోడ ప్రతిని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆవిష్కరించారు. అర్హులైన మహిళా విద్యార్థులు జూన్ 23 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న కోర్సులు బీఎస్సీ (బిజెడ్సి, ఎంజెడ్సి ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంఎస్సిఎస్, ఎంఎస్డీఎస్), బీకాం (బిఎ,సిఏ), బిఏ (హెచ్ఇసి) దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదోతరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమో కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు జనవరి 2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 1,50,000 లోపు, పట్టణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు 2 లక్షల రూపాయలు ఉండాలి) ఈ దరఖాస్తులను జత చేసి నేరుగా జూన్ 23 లోపు కళాశాలలో అందజేయాలని కలెక్టర్ తెలిపారు. గోడ ప్రతి ఆవిష్కరణలో ఎస్సీ రాజ్ కుమార్ (ప్రాజెక్టు డైరెక్టర్ ), కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పవిత్ర వాణికర్ష మరియు కళాశాల అడ్మిషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలు ఆగవు

### జులై 09న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధమవుదాం

### కామ్రేడ్ భూపాల్, తుమ్మల వీరారెడ్డి పిలుపు

**నల్గొండ టౌన్ జూన్ 14, ప్రభాతవార్త:** కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేసే వరకు కార్మిక వర్గం మోడీ ప్రభుత్వంపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని, అందులో భాగంగానే జులై 09న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ పట్టణంలోని దొడ్డి కోరయ్య భవనంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ భూపాల్ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. వారి లాభాల కోసం ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేస్తున్నారని అన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్పు చేయడం దుర్మార్గమని, ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారన్నారు. ఈ కోడ్స్ వలన కార్మికుల సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాల కోసం బేరసారాల హక్కు కోల్పోతారని అన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్స ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్షీ ్మనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ప్రమీల, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, అవుత సైదులు, సహాయ కార్యదర్శులు దండంపల్లి సత్తయ్య, చింతపల్లి బయన్న తదితరులు పాల్గొన్నారు.



# కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కని మార్గం

**.కోదాడ, జూన్ 14 , (ప్రభాతవార్త :**

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి మార్గమని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లోక్ అదాలత్ తో కక్షి దారులకు డబ్బు,సమయం ఆదా అవుతాయి అన్నారు.రాజీ మార్గమే రాజ మార్గమని, కక్షలు, పట్టింపులకు పోయి కక్షి దారులు నష్ట పోవద్దని సూచించారు. ఈ సందర్భంగా సివిల్, క్రిమినల్ కేసులతోపాటు రాజీ పడదగిన అన్ని కేసులు పరిష్కారం చేసారు. కోదాడలోని అన్ని కోర్టులలో క్రిమినల్ కేసులు 354, సివిల్ కేసులు 5, నేరం ఒప్పుకున్న కేసులు 45, బ్యాంక్ కేసులు 65 ద్వారా 56లక్షలు రూపాయలు ,జరిమాన ద్వారా 1లక్ష 90వేల రూపాయలు,శీగిది కేసులు 764 ద్వారా 25వేల రూపాయలు వసూలు అయినట్లు తెలిపారు. ఇలా వివిధ రకాల కేసులు మొత్తం1233 కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ , బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,



బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కోదూరు వెంకటేశ్వరరావు,యడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, కానుగు మురళి,ఏ పీ పీ సిలివేరు వెంకటేశ్వర్లు, లోక్ అదాలత్ సభ్యులు అర్వపల్లి పవన్ కుమార్, ఆవుల మల్లికార్జున రావు, సామ నవీన్ కుమార్, గంధం కోదండపాణి, న్యాయవాదులు తమ్మినేని హనుమంత రావు, గట్ల నరసింహారావు, ఈదుల కృష్ణయ్య,లీజుశి శాస్త్రి,నాగుల్ మీరా,వివిధ బ్యాంక్ ల మేనేజర్లు,

# గౌడ కులస్తులు ఐక్యత తో అన్ని రంగాల్లో రాణించాలి

**హుజూర్ నగర్ టౌన్, జూన్ 14, (ప్రభాత వార్త**

:గౌడ కులస్తులు ఐకమత్యం తో కలిసి ఉంటూ అన్ని రంగాల్లో రాణించాల ని గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, జిల్లా పోలీసు సంక్షేమ సంఘం అధ్య క్షులు బెల్లంకొండ రామచందర్ గౌడ్ లు అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణ పరిధిలో గల కౌండిన్య ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ పరిధి లో నూత నంగా పోటీ పరీక్షల ద్వారా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారికి అలాగే పదవ తరగతి ఇంటర్మీడియట్



విద్య లో ఉత్తమ ఫలితాలు సాధించిన గౌడ విద్యార్థులను గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ విద్యార్థులు చిన్న తనం నుంచి విద్య తో పాటు లక్ష్యా లను ఏర్పరచుకొని వాటి సాధనకు కృ షి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ గౌడ పెద్దలు మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కాంపాటి రాధాకృష్ణ, తుమ్మల శ్రీనివాస్ గౌడ్, మొక్క రమేష్ గౌడ్, పెండెం రాంబాబు గౌడ్, వెలుగూరి కిర ణ్ గౌడ్, మేకపోతుల శ్రీనివాస్ గౌడ్, వల్లపు దాసు మైసయ్య గౌడ్, సత్యనా రాయణ గౌడ్, యరగాని శ్రీనివాస్ గౌ డ్, యరగాని సత్యనారాయణ గౌడ్, బత్తిని రాంబాబు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

**మరిపెడ,జూన్14,(ప్రభాతవార్త:**

ఇందిరమ్మ రాజ్యంలోనే పేద, బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం జరుగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మండలంలోని వెంకట్యతండాలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసి ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రాష్ట్రంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సొంతిల్లు కళ సాకారం చేయడంతో పాటు హక్కు కల్పించడమే



ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇందిరమ్మ పథకం పారదర్శకంగా కొనసాగుతుందని త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా త్వరలో అర్హత కలిగిన రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేస్తామన్నారు. మాజీ సిఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారిగా అమలు చేస్తున్నామన్నారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులే కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపిస్తాయన్నారు. ఎన్నికల్లో ప్రతి కార్యకర్త యుద్ధ సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లాపార్టీ నాయకులు యుగంధర్‌రెడ్డి, ఎస్.కె తాజుద్దీన్, ఐలమల్లు, రవినాయక్, బట్టునాయక్, బిక్కునాయక్, అఫ్జల్, రాంలాల్, శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెరువుకుంటల మట్టిని అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

**బచ్చన్నపేట, జూన్ 14 (ప్రభాతవార్త :**

చెరువుకుంటల మట్టిని అక్రమ తవ్వకాలపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ బచ్చన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో చెరువు శిఖం కుంటల భూములలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రభుత్వ రెవెన్యూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ ఆరోపించారు. సిపిఎం కార్యాలయంలో ఈరోజు ముఖ్య కార్యకర్తల సమావేశంలో



మాట్లాడుతూ పలు గ్రామాలలో చెరువు మట్టిని రవాణా చేస్తూ ఇటుక బట్టీలు పెడుతూ అలాగే కలపను అక్రమంగా తరలిస్తున్న అలాగే ఈ బట్టీల ద్వారా పొల్యూషన్ ఏర్పడి రోడ్ల పైన వెళ్తున్నటువంటి వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న అధికారులు పట్టించుకోవడం శోచనీయమని అన్నారు. ఈ మండలంలో మట్టిని కలపను అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు చెరువులో మట్టి తీయడం వలన తొందరగా చెరువులు ఎండిపోయే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నెలాపురం ఎల్లయ్య రామకల్ అశోక్ నాయకులు నడిగట్టి నరసింహులు సుధాకర్ మనోహర్ గుండు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం

**నర్మెట, జూన్ 14 (ప్రభాతవార్త :**

ఉన్నత పాఠశాల ఆవరణలో తాజా మాజీ ఎంపిపి తేజావత్ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి బృందం 300మందికి ఆర్తో కార్డియాలజీ, న్యూరో ఎలర్జీలకు సంబంధించిన పరీక్షల నిర్వహించి ఉచిత మందులు అందజేశారు.

## వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు





**మేళ్లచెరువు జూన్ 14 (ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియాగనర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవ నా మ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. సంకష్ట హర చతుర్థి సందర్భంగా స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయ ంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో శ్రీలక్ష్మి గణపతిహోమము లు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘన ంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్ర వర్తుల వెంకటప్రసాదాచారు ్యలు,చెట్టూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులుతోపా టు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కనకదుర్గ దేవాలయంలో కుంకుమపూజలు





**హుజూర్‌నగర్ రూరల్, ,(ప్రభాతవార్త:**

హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డలోని కనకదుర్గ దేవాలయంలో ఆలయకమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన పూజలు జరిపారు.శుక్రవారం మహిళాభక్తులు లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.అమ్మవారిని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. లక్ష కుంకుమార్చన జరిపారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానంచేశారు.కార్యక్రమ్మాన్ని ఆలయకమిటీ సభ్యులు పర్యవేక్షించారు.ఆలయకమిటీ చైర్మన్ బత్తిని వెంకన్న ,గువ్వల గోపి ,చిమట సైదులు, యరగాని ఉపేందర్ భక్తులు పాల్గొన్నారు .

## తాత్కాలిక పద్ధతిన బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

**నర్మెట, జూన్ 14 (ప్రభాతవార్త :**

మాన్సింగ్ తండాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ఎంపిహెచ్‌డబ్ల్యు కోర్సులో ఇంగ్లీష్ నర్సింగ్ విద్య బోధించుటకు అర్హత ఆసక్తి కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ రజిత తెలిపారు. ఎంఏ ఇంగ్లీష్ మీడియం బి.ఎడ్‌లో 60శాతం పైన మార్కులు సాధించిన వారు పీజీ నర్సింగ్ లేదా బీఎస్సీ నర్సింగ్ చేసి 15 అనుభవం కలిగిన వారు సోమవారం ఉదయం 10గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో డెమోకు హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు. నెలకు 23వేల వేతనంతో గంటల ప్రాతిపదికన ఈ విద్యా సంవత్సరానికి మాత్రమే కొనసాగుతారని ఆమె అన్నారు. పూర్తి వివరాలకు 9949412546 ను సంప్రదించాలని తెలిపారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం

**జనగామ కల్చరల్, జూన్ 14 (ప్రభాతవార్త :**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం జనగామ జిల్లా ఆస్పత్రిలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎండి.జావీద్, ఆసిఫ్, ముఖకలపల్లి, వికాస్, అషరఫ్, మిద్దెపాక రాజు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా ప్రతీఒక్కరు అత్యవసర సమయాలలో రక్తదానంచేసి ప్రాణదాతలుగా నిలవాలని యువతకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆపరేషన్ నిమిత్తం యాక్సిడెంట్ తదితర కారణాలతో వచ్చిన వారికి రక్తం దొరకడం లేదని, వరంగల్, హైదరాబాద్ మహానగరాలకు వెళ్లడం జరుగుతుం దన్నారు. దీంతో విలువైనప్రాణాలు గాల్లో పోతున్నాయని, ప్రజలు యువత దూరదృష్టితో ఆలోచించి జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా ప్రతీ ఆరునెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈసేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి నల్ల వినోద్, జుబేర్, బండ్ల నవీన్, హాస్పటల్ సిబ్బంది టి.రాజేష్, శ్రీరాములు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక కళా జాతర పోస్టర్ ఆవిష్కరణ

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ.జూన్ 14 ప్రభాతవార్త

జూలై 5న మిర్యాలగూడలోని కళాభారతిలో నిర్వహించే తెలంగాణ సాంస్కృతిక కళాజాతర పోస్టర్ ని శనివారం స్థానిక మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర కళాకారులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర మరువ లేనిదన్నారు తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకరే కంఠి కిరణ్ మాట్లాడుతూ జులై ఐదున మిర్యాలగూడలోని కళాభారతి లో నిర్వహించే కళా జాతరకు రాష్ట్రవ్యాప్తంగా కవులు కళాకారులు ఏపూరి సోమన్న నల్లగొండ నరసన్న దరువు అంజన్న, అనువోజు వెంకటేశం మొదలగు కళాకారులు పెద్ద మొత్తంలో



హాజరవుతారని తెలంగాణ జానపద కళలను రక్షి ంచుకోవడంలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో ఈ కళ జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దారం మల్లేష్ యాదవ్, కందుకూరి సుదర్శన్,ఆదిమల్ల యల్లయ్య, రెమడాల శ్రీనివాస్,ఎస్. సత్యనారాయణ, నకిరేకంటి వేణు, నల్ల శ్రీనివాస్, కందుల సైదులు, గద్దల నగేష్,యల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలి

**•అదనపు జిల్లా జడ్జి వేణు..214 కేసుల పరిష్కారం**

మిర్యాలగూడ జూన్ 14 ప్రభాతవార్త

దీర్ఘకాలికంగా న్యాయస్థానాల్లో పెండింగ్ లో ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభిస్తూ ఆర్థిక, మానసిక వ్యయ ప్రయాసలు తగ్గించేందుకు ఇరు పక్షాలు రాజీ పడి కేసులను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ లో పరిష్కారం అనంతరం ఏ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని ఇదే తుది తీర్పు అని ఆయన తెలిపారు. కేసుల్లో ఉన్న ప్రజలు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రశాంతంగా జీవనం గడపాలని కోరారు. అనంతరం అదనపు జిల్లా జడ్జి కోర్టులో న్యాయమూర్తి వేణు, సబ్ కోర్టులో సీనియర్




సివిల్ జడ్జి సుజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్ లు లోక్ అదాలత్ నిర్వహించి 214 సివిల్, క్రిమినల్, పిఎల్సి, బ్యాంకు కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కె.రాజశేఖరరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ఎ.భూపతిరెడ్డి, ఎపిపి సుధాకర్, న్యాయవాదులు రాంబాబు, ఎండి. ఇబ్రాహీం, కొంక వెంకన్న, ఆర్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు ఏసీబీ మళ్ళీ నోటీస్ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

తుంగతుర్తి . జూన్ 14. ప్రభాతవార్తబిఆర్ఎస్ పార్టీ



తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు మరోసారి ఏసీబీ నోటిస్ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ని. ఫార్ములా. రేస్.. కేసులో. కేటీఆర్ , బిఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టాలనే దురుద్దేశం తోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసే కుట్రలో భాగమేఏసీబీ నోటీసులు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలల్లో రోజు. రోజుకు. పెరుగుతున్న వ్యతిరేకతనుండి ప్రజల దృష్టి మల్లించి పబ్బం గడుపుకోవడానికే. ప్రతిపక్ష పార్టీ నాయకులైన కెసిఆర్ ,కేటీఆర్ ,హరీష్ రావు. జగదీష్ రెడ్డి ల మీద కమిషన్ల పేరుతో. ని ఫార్ములా పేరుతో. వివిధ రకాల తప్పుడు ఆరోపణలతో కేసులు పెడుతూ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది అని అన్నారు. ప్రభుత్వం మీద ప్రజలు పూర్తి వ్యతిరేకత తో ఉన్నారని రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ప్రజలకి ఏ ఒక్క సంక్షేమ పథకం పరి పూర్ణం చేయలేదని.. రాజీవ్ యువ వికాసం. ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డులు. రైతుభరోసా. రైతు రుణ మాఫీ.గ్యాస్ సబ్సిడీ. సన్న దాన్యానికి బోనస్.లాంటి పథకాలు అందలేదని అన్నారు వానకాలం సీజన్ లో ప్రభుత్వం ఖరీదు చేసిన ధాన్యానికి సగం మందికి పైన రైతులకు డబ్బులు జమకాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు గుండాగానీ రాములు గౌడ్ ,పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్. బొంకూరి మల్లేష్. గోపగాని వెంకన్న.. పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

# సర్వదర్శన భక్తులకు ఉచిత ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఈవో వెంకట్ రావ్

భువనగిరి జూన్ 14 ప్రభాతవా



శ్రీ స్వామి వారి దర్శనార్థమై విచ్చేయు భక్తుల సౌకర్యార్థము ప్రతిరోజు భక్తులకు ప్రసాద వితరణ చేయుటకు కార్యనిర్వహణాధికారి వెంకట్రావు మొదటగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఇట్టి కార్యక్రమం ప్రారంభించారు. వారములో ఆరు రోజులు పులిహోర ప్రసాదము, ప్రతి శనివారము రోజున లడ్డూ ప్రసాద వితరణ చేసున్నట్లు తెలిపారు. మొదటగా 100 కిలోల ప్రసాదాన్ని భక్తులకు ట్రయల్ రన్గా చేపట్టినట్లు కొద్దిరోజుల్లో పూర్తిస్థాయిలో ప్రసాద వితరణ చేయనున్నట్లు ఈవో చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట్రావు, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర శర్మ, ఎస్పీఎఫ్ ఆర్ఐ శేషగిరిరావు, ఆలయ అర్చకులు , అధికారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహన పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు

# తబితాలో పిల్లలకు అన్నదానం, స్వీట్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం విజయ పెళ్లిరోజు సందర్భంగా రామగుండం తబితా ఆశ్రమంలో సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ పిల్లలందరికి భోజనాలు, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదనందం కమ్యూనిస్ట్ పార్టీలో సాధారణమైన కార్యకర్త నుండి జిల్లా కార్యదర్శిగా ఎదిగిన వ్యక్తి అని, నిత్యం ప్రజా సమస్యల పోరాడుతు ముఖ్యంగా నిరుపేదలకు నిరంతరం అండగా నిలుస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. అదే విధంగా ప్రజా సమస్యలకై ఏ విధంగా పోరాడుతారో అలాగే పేద ప్రజలకు అండగా ఉంటూ, నిరాశ్రయులకు, అన్నార్థులకు, అనాథలకు చేయూతనిస్తూ తాండ్ర సదానందం విజయ దంపతులు ఎంతో మందికి స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో తబితా ఆశ్రమ నిర్వహకులు వీరేందర్ నాయక్, విమల తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు మంచి స్థితిలో ఉండాలి యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రభాత వార్త, నడిగూడెం,(సూర్యాపేట)

విద్యాసంస్థలు, పాఠశాలలు ప్రారంభమైన సందర్భంగా పాఠశాలలకు విద్యార్థులను రవాణా చేసే వాహనాలు మంచి కండిషన్ లో ఉండాలని, వాహనాల నిర్వహణలో నియమనిబంధనలు పాటించాలని, స్థితిగతులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకొని లోపాలు సవరించు చుకోవాలి అని జిల్లా ఎస్పీ నరసింహ విద్యాసంస్థల యాజమాన్యాలను, వాహనాల యజమానులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యాసంస్థలకు విద్యార్థులను రవాణా చేస్తున్నటువంటి బస్సులు, వ్యానులు, ఆటోలు, ఇతర రవాణ తరహా వాహనాలు ఏవైనా మంచి కండిషన్ లో ఉండాలని, వాటి నడిపే డ్రైవర్లు మంచి నైపుణ్యం కలిగి క్రమశిక్షణతో వాహనాలు నడపాలి అన్నారు. వాహన సామర్థ్యానికి మించి పిల్లలను రవాణా చేయవద్దు అన్నారు. వాహనాల్లో మ్యూజిక్ పరికరాలు ఉపయోగించవద్దు అని అన్నారు. అతివేగంగా వాహనాలు నడపవద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని, రోడ్డు క్రాసింగ్ ల వద్ద అత్యంత జాగ్రత్తగా ఉండాలి అన్నారు. విద్యార్థులను తీసుకొచ్చే క్రమంలో అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. పోలీసు తనిఖీలు నిర్వహించనున్నట్లు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.



# గౌడ కులస్తుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

హుజూర్ నగర్ రూరల్, జూన్14, (ప్రభాతవార్త):

గౌడ కులస్తుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి, యరగాని నాగన్న గౌడ్, డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు అన్నారు . శనివారం మండలం బూరుగడ్డ గ్రామంలో, గౌడ కల్లు గీత కార్మికుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి, పంచ వార్షిక కళ్యాణ కార్యక్రమం లో వారు పాల్గొన్నారు . సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి, జాతర కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంఠమహేశ్వరుని ఆశీస్సులతోపాటు, రేణుక ఎల్లమ్మ దీవెనలు, ఉండాలని గౌడ జన బంధువులు అందరూ



సుభిక్షంగా ఉండాలని కోరినట్లు చెప్పారు. గీత కార్మికుల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వారు అన్నారు . నియోజక వర్గంలోని గీత కార్మికుల కు సేఫ్టీమోకులను 300 మందికి పంపిణీ చేసినట్లు చెప్పారు . రాష్ట్రంలోని గౌడ వృత్తి చేసే కార్మికులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,నీటి పారుదల,పౌరసరఫరాల శాఖల రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , నేతృత్వంలో గౌడ గీత కార్మికులకు , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇంకా మిగిలిన, గౌడ గీత వృత్తిదారులకు సేఫ్టీమోకులు అందించటానికి సమాయత్తమవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో, రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం, అధ్యక్షుడు ఐ ఎన్ టి యు సి నాయకులు బాలకృష్ణ, కంఠమహేశ్వర దేవాలయ చైర్మన్ కాసాని గురవయ్య గౌడ్, వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యరగాని భిక్షం, సింగిల్ విండో వైస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్యగౌడ్, యరగాని నరసింహారావు, యరగాని నాగరాజు, సైదులు, కోలా కృష్ణమోహన్, బత్తిని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆలగడప టోల్ గేట్ వద్ద ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

## 16న నిరవధిక రాస్తారోకో .... అఖిల పక్ష నేతల హెచ్చరిక

నేరేడుచర్ల జూన్ 14 ప్రభాతవార్త

ఆలగడప టోల్గేట్ వద్దస్థానిక వాహనదారులకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16వ తేదీన చిల్లేపల్లి వద్ద నిర్వహించనున్న నిరవధిక రాస్తారోకోను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల



నాగేశ్వరరావులు కోరారు, శనివారం నేరేడుచర్ల లో జరిగిన వివిధ రాజకీయ పక్షాల ప్రజా సంఘాల సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక చోట్ల టోల్ గేట్ పరిధిలోని 20 కిలోమీటర్ల వరకు వాహనదారులకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ ఉండగా ఆళ్లగడ్డ టోల్ గేట్ యాజమాన్యం దానికి విరుద్ధంగా ప్రవర్తించడాన్ని సరి కాదన్నారు, టోల్ గేట్ వద్దకు 20 కిలోమీటర్ల పరిధిలోకి వాహనదారులందరూ సోమవారం ఉదయం 10 గంటలకు టోల్గేట్ వద్దకు చేరుకోవాలని, యాజమాన్యం వాహనదారుల డిమాండ్స్ అంగీకరించేంతవరకు నిరవధిక రాస్తారోకో చేసేందుకు సిద్ధంగా ఉండాలని అందుకు పోలీసు వారు సంబంధిత అధికారులు సహకరించాలని ప్రజలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న టోల్గేట్ యాజమాన్యం పట్ల పోలీసులు ఉదాసీన వైఖరి అవలంబించవద్దని కోరారు ,ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఎమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, యడవల్లి వెంకట కృష్ణ, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న కండక్టర్.......నగదు సెల్ ఫోన్ అప్పగింత

నేరేడుచర్ల జూన్14 ప్రభాతవార్త




బస్సులో సెల్ ఫోన్ పర్సు మరిచి పోయిన ప్రయాణికురాలి వస్తువులను కండక్టర్ అప్పగించి మానవత్వంచాటుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 13వ తేదీన నేరేడుచర్ల మండలం చిల్లేపల్లికి చెందిన ప్రయాణికురాలు భీమవరపు మోనిక కోదాడ డిపోకు చెందిన బస్సులో మిర్యాలగూడ నుంచి చిల్లేపల్లికి వచ్చింది. చిల్లేపల్లిలో బస్ దిగి వెళ్లిపోయింది. ఆమె కూర్చున్న సీటులో పర్సు, సెల్ ఫోన్ మర్చిపోవడంతో కండక్టర్ బి. వెంకటేశ్వర్లు (ఇ175554) వాటిని స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ ద్వారా యువతికి వివరించిమిర్యాలగూడలోని విచారణ కేంద్రం వద్ద పర్సులో ఉన్న రూ.1320 తో పాటు, సెల్ ఫోన్ అప్పగించాడు. పోయిన వస్తువును తిరిగి అప్పగించినందుకు కండక్టరు పలువురు అభినందించారు. మోనిక ఆయనకు కృతజ్ఞతలు తెలిపింది. +

## మూడో వార్డులో 100 రోజుల పారిశుద్ధం కార్యక్రమం

హుజూర్ నగర్ టౌన్, జూన్ 14, ప్రభాత వార్త



:హుజూర్ నగర్ పట్టణంలోని మూడో వార్డులో మున్సిపల్ అధికారులు 100 రోజుల పారిశుద్ధం, ప రి శు ్ర భ్ర ్ తా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మూడో వార్డులోని ఎన్జీవోస్ కాలనీ, గణేష్ నగర్, చైతన్య కాల నీ లలో మురికి కాలువల్ని శుభ్రపరచ డంతో పాటు పిచ్చి, కంప చెట్లు తొలగించి, దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, వార్డ్ ఆఫీసర్ అశోక్, జవాన్ వెంకటేశ్వర్లు, కాలనీవాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో 791 కేసులకు పరిష్కారం

హుజూర్ నగర్ టౌన్, జూన్ 14, ప్రభాత వార్త :

హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం లోని న్యాయస్థానాల ప్రాంగణం లో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో 791 కేసులు పరిష్కరిం చి నట్లు ఇన్ చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిష్కారం అయిన కేసుల్లో 06 సివిల్ కేసులు, 785 క్రిమి నల్ కేసులు ఉన్న ట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. వివిధ కేసుల లో తమ తమ నేరాలను అంగీకరించి న కక్షి దారులకు 26 లక్షల 7 వేల 780 రూపాయలను జరిమానా గా విధించి సదరు పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని ఉత్తర్వు లు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ లోక అదాలత్ కార్యక్రమంలో లోక్ అదాల త్ సభ్యులు చల్లా కృష్ణయ్య, గొట్టె ప్ర శాంత్, జుట్టుకొండ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి చన గాని యాదగిరి,న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎం.ఎస్ రాఘవ రావు రవికుమార్, సైదా హుస్సేన్, రామినేని వెంకటేష్, కొట్టు సురేష్, ఏజీపీలు శ్రీని వాసుల రేణుకా దేవి, సురేష్ నాయక్, ఇతర న్యాయవాదు లు పబ్లిక్ ప్రాసి క్యూటర్లు, పోలీసు, న్యాయ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. జూన్ 14 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలి



నేరేడుచర్ల జూన్ 14 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు, 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 13వ రోజు శనివారం 4వ వార్డులో తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం డెంగ్యూ. మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు ,మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించారు, నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు , వీధి వ్యాపారులుసిబిజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్పీలు సర్వే నిర్వహించారు , వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే నీటిని క్లోరిన్ పరీక్షలు చేశారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మాఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బడిబాటకు విశేష స్పందన




నేరేడుచర్ల జూన్ 14 ప్రభాతవార్త

నేరేడుచర్లలోనిపిఎంశ్రీజిల్లాపరిషత్ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటకార్యక్రమానికి 9వ రోజు శనివారం విశేషస్పందన లభించింది, అనుభవజ్ఞులు అంకితభావంకలిగిన ఉపాధ్యాయులఅత్యుత్తమవిద్యాబోధన ప్రభుత్వం కల్పిస్తున్న సకలసదుపాయాలు పదవ తరగతి 100!! ఫలితాలుసాధిస్తూ, క్రమశిక్షణ విలువలతోకూడినవిద్య అందిస్తున్న పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో తమపిల్లలను చేర్పించాలని నేరేడుచర్ల పట్టణఆవాసప్రాంతాల్లోని తల్లిదండ్రులకు పాఠశాలకరపత్రాలుఅందిస్తూ అవగాహనకల్పిస్తున్న బడిబాట కార్యక్రమానికి విశేషస్పందన లభిస్తుఉంది తమపిల్లలను ప్రభుత్వపాఠశాలలోనే చేర్పిస్తామంటూ తల్లిదండ్రులు ముందుకు వస్తుండడం ఆనందదాయకమని ఉపాధ్యాయులు అన్నారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ ఖాన్ జానయ్య చందమల్ల వెంకన్న సిబ్బంది వెంకటేశ్వర్లు మంగమ్మ మోహన్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 19 లోగా రైతు భరోసా కు దరఖాస్తులు చేసుకోవాలి

నేరేడుచర్ల జూన్ 4 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నరైతు భరోసా పథకం కు 2025 26 వానాకాలానికి తేదీ 5 062025 తారీకు వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులుఇదివరకు పాస్ పుస్తకం వచ్చి రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకొని వారు ఈనెల 19 వరకు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జావేద్ శనివారం తెలిపారు, దరఖాస్తుదారులు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ ,ఆధార్ కార్డు జిరాక్స్,రన్నింగ్ బ్యాంక్ ఎకౌంటు జిరాక్స్, లతోదరఖాస్తు ఫారం నింపి ఇవ్వాలని కోరారు,ఇప్పటికే రైతు భరోసా పథకానికి నమోదు చేసుకున్న రైతులు ఇదివరకు డబ్బులు పడుతున్న వాళ్ళు మళ్లీ దరఖాస్తులు చేసుకోవద్దన్నారు

# గంధమల్ల రవి కుంటుబానికి రూ. 5 కోట్లు నష్టపరిహారం చెల్లించాలి.

### .బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి డిమాండ్..

*యాదగిరిగుట్ట జూన్ 14 ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నివాసం ఎమ్మెల్యే పని మనిషి గంధమల్ల రవి ఆత్మహత్య పట్ల సమగ్ర విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. ఆయన ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనను పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ఆయన ఎందుకు ఉరివేసుకోవాల్సి వచ్చిందో అర్థం కావడం లేదు. రాత్రికి రాత్రి మృత దేహాన్ని తహసీల్దార్ తో పంచనామా



చేయించడమెంటని అన్నారు. అధికారులు, పోలీసులపై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఒత్తిడి తీసుకువచ్చారని తమకు సమాచారం ఉందని అన్నారు. రాత్రికి రాత్రే మృత దేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం పట్ల బీర్ల అయిలయ్య సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఆత్మహత్య నా.. హత్య నా అధికారులు విచారణ చేపట్టాలని నిగ్గు తేల్చాలని అన్నారు. . దీనిపై సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఆయన కుటుంబానికి రూ. 5 కోట్లు నష్టపరిహారం చెల్లించాలి, మృతుడు కూతుర్ల చదువు, వివాహం బాధ్యత ను ఎమ్మెల్యే తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ ఒగ్గు బిక్షపతి, నాయకులు సయ్యద్ బాబా, పెరబోయిన సత్యనారాయణ, కొన్యాల నరసింహా రెడ్డి, గ్యదపాక క్రాంతి, సారాజి రాజేష్, దావూద్, యాకుబ్, దండెబోయిన వీరేష్, వాసం రమేష్, లింగం, ఉపేందర్ నాయక్,

# పాదయాత్ర చేస్తున్న రాజేందర్ కు బిఆరెస్ ఘన స్వాగతం

*రాజాపేట, జూన్ 14 ప్రభాతవార్త*

జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని చేర్యాల నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర చేస్తున్న చేర్యాల మండల నాయకుడు భూమిగారి రాజేందర్ కు శనివారం రాజాపేటలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ నాయకత్వంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్ పిఏసిఎస్సి వైస్ చైర్మన్ కాకల ఉపేందర్ జలసాధన సమితి మండల కోఆర్డినేటర్ ఎర్రగోకుల జశ్వంత్ మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గజ్జల



రాజు ఎర్ర.. గోకులచంద్రయ్య కమ్మరి పుల్లయ్య కాకల కమలాకర్ లింగాల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.కొత్తజాల గ్రామంలో ఠాగూర్ ఉపేందర్ సింగ్ గంధమల్ల సురేష్ అంకిరెడ్డి జాంగిర్ గంధ మల్ల శ్యామ్ ఉప్పలయ్య చెప్పాల నరసింహులు బొమ్మ కంటి అంజయ్య, మోత్కుపల్లి బాలకృష్ణ బిఆరెస్వి ఆలేరు నియోజకవర్గం సెక్రటరీ జనరల్ వరిమడ్ల బాలకృష్ణ,బిఆర్ యస్ యూత్ అధ్యక్షులు నెమిల శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొని స్వాగతం పలికారు... తిరుమలేష్ నాయకత్వంలో సింగారం, కొత్తజాల, జాల, పాముకుంట, రాజాపేట, నమిల, బసంతాపురం, కాల్వపల్లి, చల్లూరు గ్రామాల టిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని తిరుమలేష్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# గంధమల్ల రవి మృతి పై జ్యూడిషల్ విచారణ జరపాలి:బిజెపి

*యాదగిరిగుట్ట జూన్ 14 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షు అశోక్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య నివాసంలో అతని వ్యక్తిగత సహాయకుడు గంధమ రవి శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే నివాసంలోని మూడంతస్తులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అయితే సుమారు 12 గంటలు గడిచినా కూడా ఎలాంటి సమాచారం బయటకు పొక్కనీయకుండా ఎందుకు రహస్యంగా డెడ్ బాడీ భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు ఆ సమయంలో పత్రిక మిత్రులకు తెలియజేశారా ఒక ప్రజాప్రతినితో ఇంట్లో ఇలాంటి ఘోరం జరిగినప్పుడు అధికారులకు ,మీడియాకు



తెలియజేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యే కి లేదా మరి ఏ కారణాలతో అతను ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చింది ఆ వ్యక్తి యొక్క భార్య రాసి ఇచ్చిన ఫిర్యాదు పై కూడా బెదిరించి రాసినట్టు ఈ నియోజకవర్గ ప్రజలకు అనుమానంగా ఉంది ఆ యొక్క వ్యక్తి మృతి మీద ప్రజలకి ఎన్నో అనుమానాలు ఉన్నాయి అన్నారు .ఈ విషయం లో పోలీసుల అత్యుత్సాహం కూడా కనిపిస్తుంది అన్నారు .పోలీసులు ఆ సమయంలో ఉన్నటువంటి సీసీ కెమెరాలను ఫుటేజీని బయట పెట్టాలి మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే ఆదుకోవాలి ఆయొక్క మృతి మీద జ్యూడిషల్ విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇట్టి సమావేశంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ ,మండల మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం ,పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్, జిల్లా భానుచందర్ సీనియర్ నాయకులు బండారపు మల్లేష్ గౌడ్ పట్టణ కార్యదర్శి ఆలేటి కర్ణ మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ శివరాత్రి శ్రీశైలం కర్రే శ్యామ్ సంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవ్వరికీ ఒక్క రూపాయి ఇవ్వకుండా రేషన్ కార్డును పొందవచ్చును

*తుర్కపల్లి, జూన్ 14 ప్రభాతవార్త*

ఎవ్వరికి ఒక్క రూపాయి ఇవ్వకుండా రేషన్ కార్డు పొందవచ్చునని తహసీల్దార్ జి. దేశ్యా నాయక్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఇస్తున్న రేషన్ కార్డుల కోసం ఎవ్వరికీ ఒక్క రూపాయి ఇవ్వకుండా రేషన్ కార్డు పొందవచ్చునని, రేషన్ కార్డుల్లో పేరు లేకుంటే మీ కుటుంబ సభ్యులకు కార్డులో



చేరడానికి, ప్రత్యేక కార్డు కావాలంటే మీరు గతంలో ఉన్న కార్డు నుండి తొలగించుకొనుటకు మీసేవ ద్వారా అప్లై చేసుకుంటే చాలు మూడు రోజుల్లో రేషన్ కార్డు వస్తుందని అన్నారు. ఎవరికైనా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తహసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, పాల్గొన్నారు

### ఆర్యవైశ్య మహాసభ జోన్‌చైర్మన్‌గా వేదకుమార్

*జనగామ టౌన్, జూన్ 14 ప్రభాతవార్త :*

జిల్లా ఆర్యవైశ్య మహాసభ జోన్ చైర్మన్‌గా కూరెల్లి వేదకుమార్‌ను నియమించినట్లు మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో నియామక పత్రం అందజేశారు. ఇటీవల ఏర్పడిన జోన్ చైర్మన్ పదవి కాళీ అయిన సందర్భంగా రఘునాథ్ పల్లి మండల కేంద్రంకు చెందిన కూరెల్లి వేద కుమార్ ను మహాసభలోకి ఆహ్వానిస్తూ శాలువాతో సత్కరించి జోన్ చైర్మన్గా నియామక పత్రము అందచేశారు. కూరెల్ల వేద కుమార్ స్పందిస్తూ అప్పజెప్పిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ అన్ని విషయాలలో అవగాహన పెంచుకొని వైశ్య మహాసభ పేరు ప్రతిష్టలు పెంపొందే విధంగా ప్రయత్నిస్తానని, నా శాయశక్తుల శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునికి, బృందానికి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు కోశాధికారి బేజుగం బిక్షపతిరీజన్ చైర్మన్ పడకంటి రవీందర్ పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట




### స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకై మండల స్థాయిలో క్రీడా పోటీలు.


*రాజాపేట, జూన్ 14 ప్రభాతవార్త*



నాలుగవ తరగతి లో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కొరకు మండల స్థాయిలో జూన్ 16 నుంచి 19వ, తేదీ వరకు పరీక్షలు నిర్వహించబడతాయని రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు.. ఈ పరీక్షల్లో పాల్గొనడానికి అర్హతలు వివరించారు. 2016 సెప్టెంబర్ 1వ, తేదీ నుండి 2017 ఆగస్టు 31వ, తేదీ లోపల జన్మించి ఉండాలన్నారు. 2425 విద్యా సంవత్సరం లో 3 వ, తరగతి చదివిన విద్యార్థులు తమ పేర్లు టీజీఎస్.తెలంగాణ.జీవో వి.ఇన్ పోర్టల్ నందు ఈనెల 15వ తేదీ, సా. 5.00 లోపు నమోదు చేసుకోవాలని కోరారు. 30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్స్ రన్నింగ్. 6!!10 మీటర్స్ షటిల్ రన్., మెడిసిన్ బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సీబులిటీ అండ్ మెడికల్ టెస్ట్ ఉంటాయన్నారు. మండల స్థాయిలో జరిగే పరీక్షలు ఈనెల 18వ తేదీ రాజపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు నిర్వహించబడుతాయని, వివరాలకై పి.మధు పీడీ మొబైల్ నంబర్ 9848584735 కు ఫోన్ చేయాలని ఎంఈఓ చందా రమేష్ తెలిపారు.

### నమిల ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలు అక్రమాలు

*రాజపేట జూన్ 14 ప్రభాతవార్త*





రాజపేట మండలంలోని నమిల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారం రచ్చకెక్కింది. శనివారం మైనారిటీ వర్గానికి చెందిన మహారున్నీశా ఇంద్రమ్మ ఇల్లు మంజూరి కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేసింది. అతి పేదరికంలో ఉంటూ కూలిపోయిన ఇంట్లో నివాసం ఉంటున్న తనకు అధికారులు నాయకుల చుట్టూ తిరిగినప్పటికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయలేదన్నారు. కాగా నమిల గ్రామంలో 20 ఇందిరమ్మ ఇల్లు మంజూరి కాగా ఐదుగురు అనర్హులను ఎంపిక చేశారు. పంచాయతీరాజ్ ఏఈ, ఎంపీఓ కిషన్ బృందం 2 విడుదలగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక వడపోత కార్యక్రమంలో పాల్గొని అర్హులకే ఇచ్చినట్లు ప్రకటించి, అనర్హులకు ఇండ్ల మంజూరు చేసి అవసరమైన వారిని వదిలిపెట్టారు. ఈ విషయం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నమిల ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితాలో ఇందిరమ్మ కమిటీ తప్పుడు నిర్ణయాలు తీసుకున్నట్లు స్పష్టమవుతుంది. మండలంలోని అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొన్నట్లు బహిరంగంగా విమర్శిస్తున్నారు. అధికారులు చేసిన తప్పులను సరిదిద్దుకోకపోతే పేద ప్రజల నుండి రాబోయే రోజులలో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు హెచ్చరిస్తున్నారు.

### ఒకేసారి నాలుగు వికసించిన బ్రహ్మకమలాలు..

*జనగామ టౌన్, జూన్ 14 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలో ఒకేసారి నాలుగు బ్రహ్మకవ ులాలు వికసించాయి. పట్టణం లోని గీతానగర్‌కు చెందిన మాదా రవు రాజు-లక్ష్మీ స్వగృ హంలో మూడేళ్లక్రితం వారు కొనుగోలుచేసి నాటిన బ్రహ్మక మలం చెట్టు శనివారం తెల్లవారు జామున 12గంటల సమయంలో ఒకేసారి చెట్టుకు నాలుగు కమ లాలు వికసించడంతో వారు ఆనం దంతో పరవశించి పోయారు. సంవత్సరానికి ఒకేసారి వికసించే కమలం కావడంతో చెట్టును జాగ్రత్తగా పెంచుతున్నామని, ప్రతీ సంవత్సరం ఈ మాసంలోనే బ్రహ్మ కమలాలు వికసిస్తుంటాయని రాజు తెలియచేశారు. ఒకేసారి నాలుగు బ్రహ్మకమలాలు వికసించగా వాటిని పట్టణంలోని బాణాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానంతోపాటు పలు దేవాలయాలలో సమర్పించడం జరిగిందని ఆనందం వ్యక్తంచేస్తూ తెలియచేశారు.

## లేడీస్ హాస్టల్ పై నుండి దూకిన విద్యార్థిని

### పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలింపు

### .సంఘటనపై పలు అనుమానాలు

సూర్యాపేట జూన్14 ప్రభాతవార్త

,:లేడీస్ హాస్టల్ పైనుండి దూకి ఆత్మహత్య చేసుకో బోయిన సంఘటన జిల్లాకేంద్రంలోని 60 ఫీట్ల రోడ్ లో గలా నక్షత్ర లేడీస్ చోటు చేసుకుంది. హాస్టల్ పై నుండి డిప్లమా చదువుతున్న ఒక విద్యార్థిని జ్యోతి అనుమానాస్పద స్థితిలో హాస్టల్ నుండి దూకి ఆత్మహత్యాయత్నం. కు పాల్పడింది. అక్కడే ఉన్న స్థానికులు హుటా హుటిన ప్రభుత్వ జనరల్



ఆసుపత్రికి తరలించినారు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించినట్లు సమాచారం. సంఘటనపై పలువురు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## సీనియర్ జర్నలిస్ట్, తొలి, మలి దశ ఉద్యమకారుడు సత్యం ఉద్యమ జోహార్లు

### అనంతుల మధు తెలంగాణ ఉద్యమకారుల

### ఫోరమ్ రాష్ట్ర కోఆర్డినేటర్

చివ్వేంల జూన్ 14 ప్రభాతవార్త:

మండల కేంద్రం లో రోడ్ ప్రమాదానికి గురు అయి మృతి చెందిన చేరుపల్లి సత్యం (70) భౌతిక దేహానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కోఆర్డినేటర్.అనంతుల మధు పూల మాల వేసి నివాళులు అర్పించారు.చివ్వేంల మండలం లో విద్యార్థి పోరాటాలకు, ప్రజా ఉద్యమాలకు తన కలం రాతల ద్వారా ఊపిరిలుదరని,అనేక ప్రజా సమస్యలు వార్త పత్రిక ద్వారా ప్రపంచం దృష్టికి తీసుకు వచ్చి, సమస్య ల పరిష్కారం కై కృషి చేసేవారని,తొలి, మలి దశ తెలంగాణ పోరాటం లో తనదైన పాత్ర పోషించరని, పత్రిక రంగంలో లో సుధీర్ఘ సేవలు అందించి,చివ్వేంల మండల ప్రజల సమస్యల పరిష్కారం లో తనదైన ముద్ర వేసారని,ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలు కొనియాడారు.వారి మృతి తీరని లోటు అని అన్నారు.చేరుపల్లి సత్యం భౌతిక దేహానికి పూల మాల వేసి జోహార్లు అర్పించారు.వారి కుటుంబ



సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ జనార్దన్ చారి, పల్లా పరమేష్, తెలంగాణ యువజన సంఘము చివ్వేంల మండల అధ్యక్షులు చెరుకు నగేష్, వివిధ దిన పత్రికల విలేకరులువిక్రమ్ కుమార్, సతీష్, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం

తుంగతుర్తి జూన్ 14. ప్రభాతవార్త:

రాజీ మార్గమే రాజ మార్గమని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి గౌస్ పాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో జరిగిన జాతీయ లోక్ అదాలత్ పాల్గొని మాట్లాడుతూక్షణికావేశంలో ఒకరి మీద ఒకరు కేసులు పెట్టుకున్న కక్షి దారులు రాజీతో కేసులు మార్పు చేసుకోవడం జరిగిందనీ అన్నారు. లోక్ అదాలత్ అనేది ప్రజలకు ఆర్థిక భారాన్ని, సమయ భావాన్ని తగ్గించి వారిని రాజి కుదిరించడం జరిగిందన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవ్యవస్థ సుప్రీం ఆర్టికల్ 14 ప్రకారంగా ప్రధానమంత్రి నుంచి సామాన్య కూలి వరకు ఇద్దరు చట్టం ముందు ఒకటేనని అన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామానికి చెందిన పర్వతం శ్రీవాణి తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో తన భర్త అనంతారం గ్రామానికి చెందిన పర్వతం మదు పై తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో వరకట్నపు కేసు పెట్టిందనీ అన్నారు. ఇరువురు లోక్ అదాలలో రాజి పడటంతో ఇరువురిని ఒకటి చేసి వారికి



పూలదండరు మార్పించారు. ఈ సమావేశంలో బారసోసియేషన్ అధ్యక్షుడు అవెన్నెపర్తి జ్ఞాన సుందర్ ,ఉపాధ్యక్షులు కారింగుల వెంకటేశ్వర్లు జనరల్ సెక్రెటరీ పర్వీన్, సీనియర్ న్యాయవాదులు కుమార స్వామి , తాళ్ల పెల్లి సత్యనారాయణ , లోకదాలత్ సభ్యులు వజీర్ , నాగరాజు రాజారాం , తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు వివిధ మండలాల ఎస్సైలు మరియు కోర్టు సిబ్బంది కక్షదారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### .మున్సిపల్ కమిషనర్ .బి.శ్రీనివాస్

సూర్యాపేట జూన్14 ప్రభాతవార్త:

100 రోజుల ప్రణాళికలో భాగంగా 13వ రోజు సూర్యాపేట పట్టణంలోని 13వ వార్డు గాంధీ నగర్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి హాజరు ఆయిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని యెడల మరియు రానున్నవర్షా కాలం దృష్ట్యా వర్షపు,మురికి నీరు నిల్వ వున్నచో దోమలు పెరగడంతో పాటు సీజనల్ వ్యాధులుడెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ ఇతరత్ర వ్యాధులు ప్రబలి అనారోగ్య పరిస్థితులు వొచ్చునని అట్టి వ్యాధులు రాకుండా ముందస్తూ చర్యలు తీసుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని,పట్టణ ప్రజలు తమ ఇండ్లలోని కూలర్లు,టైర్లు ,చెట్ల తొట్టిలలో మరియు నీరు నిల్వ వుండు ప్రాంతాలలో మురికినీరు నిల్వ లేకుండా మరియు అట్టి వాటిలో దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని అన్నారు,ఎప్పటి కప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు,రానున్న వర్షా కాలము దృష్ట్యా శిథిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా వున్న ఇండ్లలో ప్రజలు నివసించ కుండా సురక్షి త ప్రాంతాలకు వెళ్లి నివ సించాలి అని అన్నారు,.. అదే విధంగా గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోని చెత్తను తడి ,పొడి,హానికర మయిన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలి అన్నారు,వీధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని పెంపుడు కుక్కల మెడకు బెల్ట్ లు, టీకాలు వేయించాలి అన్నారు.వార్డు లో మున్సిపాల్టీ సరఫరా చేయు నీటి లో క్లోరిన్ టెస్టింగ్ చేయించుట జరిగింది.మరియు మురికి కాలువలలో నీరు నిలువ గల ప్రాంతాలలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వెయిట జరిగింది నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించుట జరిగింది.మరియు చిరు వ్యాపారాలు చేసుకొనే వారికీ గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘులు చేయుటకు ప్రతి పాదనలు తీసుకోవడం జరిగింది,మరియు వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం తో పాటు రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకొని శిధిలావస్తలో కూలి పోవడానికి సిద్ధంగా వున్న భవనాల వారికి నోటీసు లు జారీచేయుట జరిగింది అన్నారు ,ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వొట్టే రేణుక ,మున్సిపల్ డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీఎంసీ శ్వేత,వార్డ్ అధికారి నరేష్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ ,వార్డు అధికారి బానోత్ నరేష్ జవాన్ రఫీ మహిళ సంఘము సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..







## సిపిఎం పార్టీ నాయకుల పరామర్శ



ఆత్మకూరు(ఎం), జూన్ 14 ప్రభాతవార్త:

మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన వస్తుపుల ముత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సిపిఎం పార్టీ నాయకులు 50 కేజీల బియ్యాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంటిపెంటి గోపాల్ రెడ్డి, సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి గునవేణి స్వామి యాదవ్, సిపిఎం నాయకులు నాయిని రాంరెడ్డి, సంఘపాక స్వామి, నోముల మల్లయ్య గౌడ్, నాయిని యాదిరెడ్డి, జమ్ముల శ్రీనివాస్ రెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, కొమ్ము ఎల్లయ్య, నాయిని రాజిరెడ్డి, హమీద్, కానుకుంట్ల నర్సయ్య, హైమద్, లోడి గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాభిశిల (బొడ్రాయి) ఉత్సవాలు

నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 14



మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో బొడ్రాయి (నాభిశీల), శ్రీ ముత్యాలమ్మ ,మారెమ్మ ,కోటమైసమ్మ ,శ్రీకనగంటి మైసమ్మ, పోత రాజుల తృతియ వార్షికోత్స వాలు గ్రామ పౌరోహితులు గుండె పూడి జానకిరామశర్మ ,ఉత్తరపల్లి నరసింహచార్యులు, గ్రామ అర్చకులు అక్కెనపల్లి భీష్మాచార్యులు, గ్రామ మాజి సర్పంచ్ గోసులు భద్రాచలం, మణెమ్మ ,గ్రామ పెద్దల అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో అర్చకులు గుండిపూడి కార్తిక్ శర్మ ,ఉత్తరపల్లి మణికంఠ చార్యులు, గట్టోజు విక్రమ్ శర్మ, బొడ్డుపల్లి మోహన్ శర్మ ,ఉపసర్పంచ్ యాట సైదులు, గాలి నర్సింహ్మా, దేశగాని స్వామి, న ర నర్సి రెడ్డి, దేశగాని క్రిష్ణయ్య ,కామసాని శ్రీనివాసురెడ్డి, గోపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి,గాలి ఆంజనేయులు, దేశగాని వెంకన్న ,మత్స్య కృష్ణయ్య, డా॥రాచకొండ భాస్కర్ ,రాములు, జనార్ధన్, గోపాల్ , గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భిక్షమయ్యను పరామర్శించిన మాజి ఎంపిటిసి

నార్కట్పల్లి ప్రబాతవార్త జూన్ 14

నార్కెట్ పల్లి పట్టణనికి చెందిన ఆర్య వైశ్య మహాసభ మండల గౌరవ అధ్యక్షుడు ఇడుకుల్ల బిక్షమయ్య కాలికి శస్త్ర చికిత్స జరిగి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.తాజా మాజీ ఎంపీటీసీల జిల్లా ఫోరమ్ ల అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి శనివారం ఆయన నివాసంలో భిక్షమయ్యను కలుసుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని పరావ ర్శించారు.పరామర్శించిన వారిలో నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్కె. సమ్మద్ తదితరులు ఉన్నారు.

# చరిత్రను కాలరాయడానికి చేస్తున్న యత్నం

## బస్‌డిపోను పునరుద్ధరించాలని,ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 14*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండవ బస్సు డిపో గా నార్కట్ పల్లి బాస్ డిపో కి ఎంతో గొప్ప పేరు ఉండేది అదే తీరులో ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందిస్తూ ఎంత దూరం ప్రయాణించాలి అన్నా నార్కట్ పల్లి బస్టాండ్ లో అన్ని ప్రాంతాలకు వెళ్లే బస్సులు ఎల్లవేళలా అందుబాటులో ఉండేవి.అలాంటి బస్టాండ్ లో బస్సులు సమయానికి రాక డిపో లో బస్సు సర్వీసెస్ తగ్గించి ప్రయాణికులను ఎన్నో ఇబ్బందులకు గురించేస్తుంది ఈ రాష్ట్ర ప్రభుత్వం.మెల్లగా బస్‌డిపోను నిర్వీరయ్యం చేసి చరిత్రనే కాలరాయని యోచిస్తుంది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని మండి పడ్డారు బీజేపీ నల్లగొండ జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్ .శనివారం ఈ మేరకు విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సౌకర్యాలు కల్పించడం లో పూర్తిగా విఫలం అయ్యింది అనడానికి ఇది ఒక నిదర్శనం అని బీజేపీ ఆరోపించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి



ప్రజల పట్ల చెత్తశుద్ధి ఉంటే ప్రయాణికుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని బస్సు సౌకర్యాలు కల్పించాలని, అదేవిదంగా బస్టాండ్ లో మరుగు దొడ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేనంత దీన స్థితి ఉందని, నీటి సమస్య తో కష్టాలు పడుతున్నారు, మరుగు దొడ్లకి డోర్లు కూడా సరిగ్గ లేవని ఇలా ఉంటే మహిళల పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణీకులు ముఖ్యంగా మహిళలు ఎన్ని ఇబ్బందులు ఎదురుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కావాల్సిన సదుపాయలు కల్పించాలి అని డిమాండ్ చేశారు.




## మీరు రండి...టిసిలు వస్తాయి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 14*

చాలా మంది తల్లిదండ్రులు పిల్లల ఫీజులు కట్టడానికి డబ్బులు లేకున్నా అప్పులు తెచ్చి ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తున్నారు. నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొంత కాలంగా అందిస్తున్న మేరుగైన సదుపాయాలు,మంచి చదువు, క్రమశిక్షణ,ఇటీవలి సాధించిన విజయాలను బడి బాట కార్యక్రమంలో భాగంగా అందరికీ తెలియపరచగా ప్రైవేట్ స్కూళ్లలో పిల్లల్ని చదివిస్తున్న కొందరు తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలను స్కూల్లో చేర్పించడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు పాఠశాల ప్రదాపోపాధ్యాయులు డి.రాములు.ఈ విషయాన్ని తాము ఎంతగానో స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు.అమితే ఇంకొంతమంది తమ స్కూల్లో వాళ్ళ పిల్లలను చేర్పించాలని అనుకుంటున్నప్పటికీ ప్రైవేట్ స్కూలు వాళ్ళు టీసీ ఇవ్వరేమోనని భయపడుతున్నట్టు తెలిసిందని,వాస్తవానికి 6 ,7, 8 తరగతుల్లో ఏ స్కూల్లో చేరడానికైనా టీసీ అవసరం లేదని అన్నారు. తెలిసిన వారు ఎవరైనా ప్రైవేట్ స్కూళ్లలో వాళ్ళ పిల్లలను చదివిస్తుంటే, వాళ్లు వాళ్ల పిల్లల్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్పల్లిలో చేర్పించాలనుకుంటే వాళ్ల పిల్లలను తీసుకొని నేరుగా పాఠశాలకు రావచ్చని తెలిపారు. స్కూల్లో చేరిన తర్వాత ఆ పిల్లల టీసీలు ప్రైవేట్ స్కూళ్ల నుండి మేమే తెప్పించుకుంటాము అని అన్నారు.6,7,8,9,10 ఏ తరగతి పిల్లలైనా స్కూల్లో చేరవచ్చని వాళ్ళ టీసీలు మేమే తెప్పిస్తామని,తల్లిదండ్రులకు ఏ ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు. ఈ విషయాలు మీకు తెలిసిన వాళ్ళకి చెప్పి వాళ్ల పిల్లల్ని కూడా స్కూల్లో చేర్పించేలా ప్రోత్సహించడం వలన తల్లిదండ్రులకు ఫీజుల బాధ లేకుండా చేయడానికి సాయం చేయాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.

## రక్త దాతల దినోత్సవం సందర్భంగా అపద్బాంధవ్ డోనర్స్ కి ఘన సన్మానం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 14*

ఆపద అని తెలిసిన వెంటనే బ్లడ్ కోసం వెనక ముందు చూడకుండా,అవతల వ్యక్తి ఎవరు అని తెలియకున్నా కానీ గత 6 సంవత్సరాలుగా రాత్రి పగలు అని తేడా లేకుండా బ్లడ్ డొనేట్ చేస్తున్నందుకు గాను,దాదాపు 50 మంది అపద్బుందవ్ ఫౌండేషన్ బ్లడ్ డోనర్స్ కి కామినేని సిబ్బంది నుండి ఘన సన్మానం చేయడం జరిగింది, ఈ సందన్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న సమయం లో వచ్చి రక్తం ఇస్తున్నందుకు అభినందనలు తెలియ చేశారు. ప్రతి ఒక్క 18 సంవత్సరాలు నిండిన వాళ్ళు బ్లడ్ డొనేట్ చేయడం అలవాటు చేసుకోవాలి అని తెలియచేసారు,ఈ కార్యక్రమం లో బ్లడ్ బ్యాంకు ఇంచార్జ్ హెచ్ఓడి డా॥దివ్య ప్రఫుల్లా,వైద్యులు పవన్ కుమార్,స్వాతి, బ్లడ్ బ్యాంకు సిబ్బంది, గౌతమ్



కుమార్, సైదులు, అనిత మరియు అపద్బుందవ్ ఫౌండేషన్ అధ్యక్షుడు పంజాల శశి కుమార్, ఉపాధ్యక్షుడు గణేష్, కార్యదర్శి స్వప్న , శ్రీకాంత్, వెంకట్, సాయి, అరుణ్, హరికృష, శివ రామ్,చందు, గణేష్, వేణు, నరేందర్, శివ కృష్ణ, అశోక్, నరేష్, భాను, రాజు, రాజేష్, శివ, కార్తీక్, అరవింద్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వినతి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 14*



మండలంలోని ఏ.పి.లింగోటం గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలుసుకుని కోరారు.దీనిపై ఆయన స్పందిస్తూ అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం పశుపతి చెరువుగట్టు మాజీ డైరెక్టర్ ,బైరెడ్డి రాంగోపాల్ రెడ్డి, చేరుకు నాగరాజు ,బుగ్గ పెల్లి ఆంజనేయులు, కొత్తపేట స్వామి, గట్టిగుండ్ల వెంకన్న ,ఓరుగంటి రాములు ,గద్దగూటి యాదగిరి, తండా సైదులు ,మెడబోయిన కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 14*

05.06.2025 వరకు జారీ చేయబడిన కొత్త పట్టాదార్ పాస్బుక్ వచ్చిన రైతులందరూ ప్రభుత్వం అందించే రైతు భరోసా సహాయం కొరకు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు మండల వ్యవసాయ అధికారి.దరఖాస్తు చేసుకోడానికి పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డ్ ,బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీని అప్లికేషన్ తో పాటు జత చేసి వ్యవసాయ విస్తరణ అధికారికి అందించాలని తెలిపారు.మండలంలోని వ్యవసాయ శాఖ వారికి కొత్త ఫోన్ నెంబర్లు ఇచ్చారని వాటిని అందరూ సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి 8977751432 ,నార్కెట్పల్లి క్లస్టర్ విస్తరణ అధికారి : 8977765914, నెమ్మాని విస్తరణ అధికారి :8977765913, ఎల్లారెడ్డి గూడెం విస్తరణ అధికారి :8977765915 , అమ్మనబోలు విస్తరణ అధికారి :8977765911 , అక్కినేపల్లి విస్తరణ అధికారి :8977765912 .రైతులు గమనించాలని ఆయన తెలిపారు.

## ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 14*

మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులను కల్పించడానికి నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం అన్ని విధాలా కృషి చేస్తున్నారని తాజా మాజీ ఎంపీటీసీ ల జిల్లా ఫోరమ్ ల అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ అన్నారు.శనివారం నార్కెట్ పల్లి పట్టణంలో ఎమ్మెల్యే నిధులతో 5 వ వార్డులో వేస్తున్న సీసీ రోడ్డును వారు పరిశీలించారు.వారి వెంటమాజి వార్డ్ సభ్యులు మట్టిపల్లి శ్రీనివాస్,జెనిగా శివ శంకర్, గెల్లి మల్లేష్, కొప్పు ప్రవీణ్,చెర్వుగట్టు అర్చకులు శ్రీకాంత్,రవి తదితరులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ స్కూళ్ళను రద్దు చేయటమే పరిష్కారం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 14*

నాణ్యమైన విద్య అందాలంటే తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలను పూర్తిగా రద్దు చేయడం ఒక్కటే పరిష్కార మార్గంగా ఉందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెర్కుపల్లి శాంతి కుమార్ మాదిగ అన్నారు. శాంతి కుమార్ శనివారం మాట్లాడుతు ముఖ్యమంత్రుల పిల్లలు, మనుమలూ, మనువ ఎరాళ్ళు, అధికారుల పిల్లలు, ధనవంతుల పిల్లలు, పేద వారి పిల్లలు అందరినీ ప్రభుత్వ బడిలో మాత్రమే చదివించాల్సి ఉంట ఎందని. దాంతో ప్రభుత్వ బడుల పని విధానం, సౌకర్యాలు, విద్య నాణ్యత అన్నీ మెరుగవుతాయని . మండలానికి ఆరు నుండి పది పాఠశాలలు పెట్టి మిగతా చిన్న గ్రామాలకు రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా పాఠశాలల సంఖ్య తక్కువై, సౌకర్యాలు మెరుగై విద్యాప్రమాణాలను పెంపొందుతాయన్నారు. బాగా అభివృద్ధి జరిగిందంటే దానికి పునాది పాఠశాల విద్య, కాలేజి విద్య, విశ్వవిద్యాలయ విద్య అనేది చారిత్రక సత్యం. కానీ మన దేశంలో ప్రభుత్వ పెద్దలు, రాజకీయ నాయకులు, కాంట్రాక్టులకిచ్చే ప్రాజెక్టు పనుల మీద ఉన్నంత శ్రద్ధ పిల్లలకు నాణ్యత కల్గిన చదువు చెప్పించడం మీద పెట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

## తండ్రి కూతుర్ల పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

*నార్కట్ పల్లి ప్రభాతవార్త జూన్ 14*

మనం స్వచ్చంధ సంస్థ లో నిత్యం పేదవారికి అన్న దానం కార్యక్రమం289వ రోజున నార్కెట్ పల్లి వాస్తవ్యులు ఫ్లవర్ డెకరేషన్ యజమాని వ్యాపారవేత్త మంద యాదగిరి ఆయనకూతురు మంద చైత్ర పుట్టినరోజు సందర్భంగా బిక్షాటన చేసేవారికి, వృద్ధులకు నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 150 మందికి పైగా అన్నదానం చేయడం జరిగింది.ఈ సంస్థ లో ఎప్పటినుంచో అన్నదానం చెయాలి అని అనుకున్న తన కూతురు పుట్టినరోజున ఇంత మందికి అన్నదానం చేయడం చాలా సంతోషంగా అనిపిస్తుందని, భగవంతుడి రూపం ఆశీస్సులు ఏమైనా ఉన్నాయి అంటే అవి ఎదుటి వారి ఆకలీ తీర్చటం లోనే ఉన్నది అని మంద యాదగిరి మాధవి తెలిపారు.సంస్థ నిర్వాహకులు ధైధ నాగరాజు మాట్లాడుతూ ఈ రోజు చూసినవారికి కనువిందు తిన్నవారికి పంచభక్ష పరమాన్నం గా అనిపిస్తుంది అని తెలిపారు.పనర్సింహా,ధైధ అరుణ్, గోపినాథ్,చిన్నా, రాకేష్ ,గుంటూరి ఈశ్వర్ రావ్ సిద్దు తదితరులు పాల్గొన్నారు

## మాజి ఎమ్మెల్యేమాటా మంతి...

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 14*

నకిరేకల్ మాజి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం నార్కట్‌పల్లి పలు వీధుల్లో పర్యటించారు.అనంతరం స్థానిక టీస్టాల్ వద్ద ఆగి కాసేపు గ్రామస్థులతో ముచ్చటించారు.గ్రామంలో జరుగుతున్న విషయానలు అడిగి తెలుసుకున్నారు.స్వయంగా టీస్టాల్ వద్ద అందరితోపాటు కూర్చుని టీ త్రాగి ముచ్చటించడం అందరినీ సంతోషపరిచింది.తన జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.అనంతరం తిరిగి తన వ్యవసాయ క్షేత్రానికి బయలుదేరి వెళ్ళారు.ఆయన వెంట సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, మాజి సర్పంచ్‌లు మేడబోయిన సైదులు, కొత్త నర్సింహ్మా, మాజి గ్రామ కోఆప్షన్ సభ్యులు పసునూరి రవీందర్, కొప్పు రాము,పసునూరి చంద్రశేఖర్,మంద యల్లయ్య మాట మంతిలో పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం, ప్రాణాలను కాపాడుదాం ఆరోగ్యంగా ఉందాం

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 14:

ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి,బ్లడ్ డోనేషన్ మోటివేటర్ కోడిమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదానంపై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి లైవ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సెక్రటరీ మరియు రక్తదాత ఐన(48 టైమ్స్ వీ్ర ) శ్రీనివాసరావు వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ రక్తదానం మానవత్వానికి, సామాజిక సేవకు ఒక చిహ్నమని దీనివల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడిన వారము అవుతామని, రక్తదానం చేయడం ద్వారా ఎలాంటి హాని లేదని పైగా మనకు కొత్త సేల్స్ వచ్చి ఆక్టివ్ గా ఎనర్జిటిక్ గా ఉంటామని హార్ట్ బీట్ కూడా సమర్ధవంతంగా పనిచేస్తుందని, దీంతో పాటు వివిధ రకాల బి పి,హెచ్ ఐ వి, మలేరియా, హైబ్రిటీస్ బి తదితర టెస్టులు ఫ్రీగా చేర్చుకోవచ్చని అన్నిటికంటే ముఖ్యంగా ఆత్మ సంతృప్తి కలుగుతుందని తద్వారా మనము ఉత్సాహంగా గా ఉంటామని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చని కనీసం సంవత్సరానికి ఒక్కసారి (బర్త్డే మ్యారేజ్ డే లేక ఏదైనా ఒక మంచి సందర్భంగా ) రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు




కాపాడచ్చని రక్తము ఫ్యాక్టరీలలో, ల్యాబ్లలో తయారు చేసే వస్తువు కాదని ఇది మానవత్వం గల వ్యక్తులు ఇస్తేనే ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చు అని ముఖ్యంగా అత్యవసర పరిస్థితులలో, క్యాన్సర్, ఆపరేషన్లలో, తల సేమియా బాధితులకు రక్తం అందక చనిపోతున్న వారు ఉన్నారని కావున ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత స్పందించి రక్తదానం చేయాలని కోరారు. దీని ఉపయోగాలను ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించి ఎక్కువ మంది రక్తదానం చేసే విధంగా ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరూ కూడా రక్తం దొరకక చనిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు నవ్య శ్రీ, మిన్ను , దేవిశ్రీప్రసాద్ , సాకేత్ సాత్విక్ ,హేమంత్, చిరంజీవి మరియు వరుణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ I డిపో నూతన కమిటీ

జూన్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్1 డిపో అధ్యక్షులుగా దుంపెటి యాదగిరి, సెక్రటరీగా పోతరాజు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజినల్ అధ్యక్షులు గొలనకొండ వేణు, కార్యదర్శి మాదారపు సాంబయ్య ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో 140625 శనివారం రోజు ఎన్నికలు జరిగాయి. డిపో చీఫ్ అడ్వైజర్ రాతిపల్లి సాంబయ్య, అధ్యక్షులుగా దుంపెటి యాదగిరి, డిపో సెక్రటరీగా పోతరాజు రమేష్ లను జిల్లా కమిటీ ప్రకటించింది. వర్కింగ్ ప్రెసిడెంట్ గా పున్నం సంతోష్ కుమార్, మిట్టపెల్లి సవిత, ఉపాధ్యక్షులుగా పీకే. స్వామి, మల్లెబోయిన వేణు, డిపో గ్యారేజీ సెక్రెటరీగా శ్రీపాల్, జాయింట్ సెక్రటరీ మోరే శ్రీకాంత్, అసిస్టెంట్ సెక్రటరీ మంద రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కేకే. స్వామి, మంద రాజు తదితరులు ఎన్నికైనట్లు వేణు, సాంబయ్య తెలిపారు. ఈ



సందర్భంగా ఆర్టీసీ వరంగల్ 1 డిపో బీసీ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా కార్మికులను ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి దుర్గయ్య గారు మాట్లాడుతూ... ఈనెల జూన్ 24 మంగళవారం రోజున హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు 8వ, రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ నూతన కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ శివరాత్రి దుర్గయ్య , జిల్లా కమిటీ చీఫ్ అడ్వైజర్ శ్రీ ఎం. ఎస్. రావు, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

పరకాల జూన్ 14 (ప్రభాత వార్త)

తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని బీజేపీ తెలంగాణ ఉద్యమ కమిటీ జిల్లా కన్వీనర్ మారేడుగొండ భాస్కర చారి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.అమరవీరుల త్యాగ ఫలితంగా సిద్ధించిన రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు చిత్రమైపోయాయన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు హామీలు ఇచ్చిందన్నారు.ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు.ఉద్యమకారులకు 250 గజాలలో ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. నెలకు 30 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. మలిదశ ఉద్యమంలో అమరులైన 1200 మంది ఉద్యమకారులలో సగం మందికే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది లక్షల ఆర్థిక సాయం చేసిందని, మిగతా ఉద్యమకారులకు ఆర్థిక, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. 100 ఎకరాలలో అమరవీరుల స్మృతిమనం ఏర్పాటు చేయాలన్నారు. అమరుల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యమకారులకు ఉచిత బస్సు పాసులు అందజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు 50 శాతం సబ్సిడీతో కూడిన కోటి రూపాయల వ్యాపార నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలన్నారు.రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించి సాంస్కృతిక పాలసీని ప్రకటించాలన్నారు.

# విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి

విద్యాసాగర్పరకాల జూన్ 14 (ప్రభాత వార్త)

విద్యార్థులు చదువుతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని డాక్టర్ నాగబండి విద్యాసాగర్ అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని వివిఆర్ కాంప్లెక్స్ లో సాధన ఐడియల్ సొసైటీ, శ్రీ అక్షర కంప్యూటర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన 40 రోజుల ఉచిత కంప్యూటర్ శిక్షణ పూర్తి అయిన సందర్భంగా,సాధన సొసైటీ అధ్యక్షుడు పొగాకుల రాధాకృష్ణ అధ్యక్షతన ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగబండి విద్యాసాగర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఏర్పాటు చేసిన సాధన ఐడియల్ సొసైటీ సభ్యులను అభినందించారు.ఇటీవల కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లతో ఎక్కువ సమయాన్ని గడపడం వల్ల అనేక మానసిక రుగ్మతలు ఏర్పడుతున్నాయని, అవసరం మేరకే స్మార్ట్ ఫోన్ ఉపయోగించాలని, స్క్రీన్ టైమును తగ్గించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగాక సమాజం కోసం తిరిగి చేయూతను అందించాలని, అది మన సామాజిక బాధ్యత అని తెలిపారు. 40రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు డాక్టర్ నాగ బండి విద్యాసాగర్ బహుమతులు , జ్ఞాపికలు అందజేశారు. ప్రథమ స్థానంలో సాహిత్య, ద్వితీయ స్థానంలో సాగరిక , మోన్య. ఎంపికయ్యారు.అనంతరం పరకాల సిఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ బాల్యంలో విద్యార్థులు వీలైనంతవరకు స్మార్ట్ ఫోన్ కు దూరంగా ఉండాలని, అప్పుడే జీవిత లక్ష్యాలకు దగ్గర అవుతారని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న సందర్భంగా ఆన్ లైన్ తో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ మేరకు సాధన సొసైటీ అధ్యక్షుడు రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నభ్యసిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. 40 రోజులపాటు శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ , మెమో లతో పాటు, కంప్యూటర్ శిక్షణ మెటీరియల్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ బోధకులు బి అనుదీప్, సాధన ఐడియల్ సొసైటీ ఆర్థిక కార్యదర్శి సుద్దాల రంజిత్, కార్యవర్గ సభ్యులు పల్నాటి రాజేందర్, సభ్యులు నడిగొట్టు శంకర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

కూసుమంచి, జూన్ 14 (ప్రభాతవార్త) : కూసుమంచి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పాలేరు డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 16, 17, 18, తేదీలలో సీపీఎం జిల్లా కార్యాలయంలో(సుందరయ్య భవనం) జరగనున్నాయని, శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కూసుమంచి సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

పరకాల జూన్ 14( ప్రభాత వార్త)

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటిస్తూ మంత్రి వర్గ విస్తరణ చేసినందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో దళిత వర్గానికి చెందిన వారికి నలుగురికి, బిసి వర్గానికి చెందిన ముగ్గురికి మంత్రి పదవులు కట్టబెట్టడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా కులాల వారిగా జనాభా ప్రాతిపదికన కిత్న ఆద్మీ హై ఉతున రోటీ దేనేక హై అని చెప్పి పదవులు ఇవ్వడం హర్షణీయమని చెప్పారు. మంత్రి వర్గ విస్తరణతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రుజువైందన్నారు.

# గంజాయితో నలుగురు వ్యక్తులు అరెస్టు

.శాయంపేట, జూన్ 14,(ప్రభాతవార్త)



ప్రభుత్వ నిషేధిత గంజాయితో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పరకాల రూరల్ సీఐ పి.రంజిత్ రావు తెలిపారు.శనివారం శాయంపేట పోలీస్ స్టేషన్ లో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ మేరకు సిఐ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఆరేపల్లి గ్రామంలో స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వాటర్ ట్యాంక్ వద్ద అనుమానాస్పదంగా నలుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయే క్రమంలో వారిని పట్టుకొని విచారించగా 1,కేజీ 100 గ్రా,, ల ఎండు గంజాయి వారి వద్ద దొరికినట్లు పేర్కొన్నారు. దాని విలువ సుమారు 55,000 ఉంటుందని వెల్లడించారు. నిందితులు శాయంపేట మండల కేంద్రానికి చెందిన అంగునూరి రోహిత్,గోవిందు సృజన కుమార్,మారపల్లి నితీష్, ఆత్మకూరు గ్రామానికి చెందిన కక్కు అఖిల్ గా గుర్తించినట్లు తెలిపారు. మహారాష్ట్రలోని సిరోంచ ప్రాంతానికి చెందిన కృష్ణ అను వ్యక్తి నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధర అమ్మేక్రమంలో పోలీసులకు పట్టుబడ్డట్లు పేర్కొన్నారు. నిందితుల నుండి గంజాయిని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సిఐతో పాటు ఎస్ఐ జక్కుల పరమేష్,దామెర ఎస్ఐ అశోక్ పోలీస్ సిబ్బంది సతీష్,శ్రీనివాస్,రాజు ఉన్నారు.

# ఫాత్ ఫైండర్ పాఠశాలలో కొవ్వొత్తుల ర్యాలీతో సంతాపం

ఐనవోలు, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన ఘోరమైన విమాన ప్రమాదంలో అనేక మంది అమా యక ప్రజలు తమ ప్రాణాలను కో ల్పోయిన హృదయవిదారకమైన ఘటన పట్ల శనివారం మండల కేంద్రంలో గల ఫాత్ ఫైండర్ పాఠ శాలలో ఘన నివాళి అర్పించి కొ వ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,ప్రిన్సిపాల్ సుభా నుద్దీన్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది మౌనం పాటించి కొవ్వొత్తులు వెలిగించి ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాలకు ధై ర్యం,ఆదరణ కలగాలని వారు ఆ కాంక్షి ంచారు.

# విధుల పట్ల మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

## -పారిశుద్ధ్య కార్మికుడిగా బిఎల్ఆర్

## చెత్త వాహనాన్ని నడిపి స్ఫూర్తి నింపిన ఎమ్మెల్యే





మిర్యాలగూడ, మే 14 ప్రభాతవార్త

స్వచ్ఛ మిర్యాలగూడ స్థాపనే లక్ష్యంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు మున్సిపల్ సిబ్బంది పనిచేయాలని, వాటిని విస్మరించి విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేద ని వి ఎరా ్యలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శనివారం ఉదయం వేకువజామున మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక ులునిర్వహిస్తున్న పారిశుద్ధ్య విధు లను స్వయంగా పరిశీలించారు. అనంతరం జవాన్లు, వాహనాల డ్రైవర్లతో సమావేశం నిర్వహించి పట్టణపారిశుద్ధ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణ విషయంలో గతంలో మాదిరిగా సిబ్బంది నిర్లక్ష్యం చేస్తేసహించేది లేదని, పట్టణంలోని అన్ని వార్డులను ఆ వార్డు ఇంచార్జిలు వ్యక్తి గతంగా పరిశీలించి చెత్తను సేకరించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికుడితరహాలో చెత్త వాహనాన్ని నడుపుకుంటూ పట్టణంలోని గాంధీనగర్‌కు వెళ్లి నేరుగా చెత్తను సేక రించారు. ఆ తర్వాత గణ ష్ మార్కెట్ ఇతర ప్రాం తాల నుకాలినడకన సం దర్శించి అక్కడక్కడ పరి స్థితులు పరిశీలించారు. మిర్యా లగూడ ము న్సి పాలిటీకి వివిధ రూ పాల్లో పన్నులు చెల్లిస్తున్న వారి సౌకర్యార్థంకనీస వస తులు కల్పించాలని, సమం ్వయంతంగా బాధ్యతలు నిర్వహించి కార్మికులు విధుల నుండి తప్పుకోవాలని, బాధ్యతగా పనిచేస్తే వారికిఅండగా ఉంటూ కావాల్సిన సదుపాయాలు కల్పిస్తామన్నారు. పట్టణ పారిశుద్ధ్య నిర్వహణ ప్రజా భాగస్వామ్యంతో పకడ్బందీగా నిర్వహించేందుకుతానే ఒక స్ఫూర్తిగా భావించి అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ డిఈ వెంకన్న, మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, సిబ్బంది తదితరులున్నారు.

# 500 గ్రాములు గంజాయి పట్టివేత

## ఐదుగురు నిందితులు అరెస్టు రిమాండ్

సూర్యాపేట ప్రభాతవార్త జూన్ 14 :

ఐదుగురు వ్యక్తుల నుంచి 500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు డిఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి . వి ప్రసన్నకుమార్ .ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.శనివారం ఉదయం 9 గంటల సమయంలో అనంతారం క్రాస్ రోడ్డు వద్ద పెన్ పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ తన పోలీసు సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఐదు బైకులపై ఐదుగురు వ్యక్తులు అతివేగంగా అనుమానాస్పదంగా దురాజ్ పల్లి వైపు వెళ్తున్నారు. ఎస్సై గోపికృష్ణ తన పోలీస్ సిబ్బందితో వారిని వెంటాడి చాలా చాకచక్యం తో వారిని పట్టుకున్నారు. దొరికినవారు పెన్ పహాడ్ మండలం మాచారం గ్రామంనకు చెందిన బొమ్మ కంటి గోపి. పేరం శ్రీకాంత్. పేరం శివ. పెన్ పహాడ్ కు చెందిన ఇంద్రవెల్లి జీవన్ కుమార్. నారాయణ గూడెం గ్రామానికి చెందిన పర్సనబోయిన రమేష్ లు ఉన్నారు. ప్రతి వ్యక్తి దగ్గర 100 గ్రాముల గంజాయి లభించింది. వెంటనే వారిని అరెస్ట్ చేసి 500 గ్రాముల గంజాయిని. 5. బైకులు. 3. సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకొని విచారించడం జరిగింది. బొమ్మ కంటి గోపి. పేరం శ్రీకాంత్ లు గత కొన్ని నెలల క్రితం ఒరిస్సాకు వెళ్లగా ఆ ఒరిస్సా సరిహద్దుల్లో గుర్తుతెలియని వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా కొనుగోలు చేసుకుని దాచుకున్నట్లు వారు తెలిపినట్లు అన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు. పెన్ పహాడ్ ఎస్ఐ గోపి కృష్ణను పోలీసు సిబ్బందిని డి ఎస్ పి ప్రసన్న కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ జి రాజశేఖర్ ఎస్సై గోపికృష్ణ పోలీస్ కానిస్టేబుల్స్ ప్రవీణ్ మహేష్ వంశీ సైదులు రమేష్ లింగరాజు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేట టౌన్, జూన్ 14, ప్రభాతవార్త:

100 రోజుల ప్రణాళికలో భాగంగా 13వ రోజు సూర్యాపేట పట్టణంలోని 13వ వార్డు గాంధీ నగర్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి హాజరు అయిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని యెడల మరియు రానున్నవర్షా కాలం దృష్ట్యా వర్షపు,మురికి నీరు నిల్వ వున్నచో దోమలు పెరగడంతో పాటు సీజనల్ వ్యాధు లుడెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ ఇతరత్ర వ్యాధులు ప్రబలి అనారోగ్య పరిస్థితులు వొచ్చునని అట్టి వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని,పట్టణ ప్రజలు తమ ఇండ్లలోని కూలర్లు,టైర్లు ,చెట్ల తొట్టిలలో మరియు నీరు నిల్వ వుండు ప్రాంతాలలో మురికినీరు నిల్వ లేకుండా మరియు అట్టి వాటిలో దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని అన్నారు,ఎప్పటి కప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారుమరియు వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం తో పాటు రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకొని శిథిలావస్థలో కూలి పోవడానికి సిద్ధంగా వున్న భవనాల వారికీ నోటీసు లు జారీచేయుట జరిగింది అన్నారు ,ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వొట్టె రేణుక ,మున్సిపల్ డి.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టిఎంసీ శ్వేత, వార్డ్ అధికారి నరేష్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ ,వార్డు అధికారి బానోత్ నరేష్ జవాన్ రఫీ మహిళ సంఘము సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..




# రక్తదానం మహాదానం

## దివీస్ ల్యాబొరేటరీస్ పరిశ్రమకు ఉత్తమ రక్తదాన అవార్డు-2025

చౌటుప్పల్, జూన్ 14 ప్రభాతవార్త



అన్ని దానాల్లో కెల్ల రక్తదానం గొప్పదని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రపంచ కర్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్‌భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చౌటుప్పల్‌లోని దివీస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన కార్యక్రమాలను పరిగణలోకి తీసుకుని పరిశ్రమకు ఉత్తమ రక్తదాన అవార్డు-2025ను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పరిశ్రమ ప్రతినిధులు శనివారం స్వీకరించారు. గత పది సం.రాలుగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటును పరిగణలోకి తీసుకుని అవార్డును అందించారని పరిశ్రమ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా॥నటరాజ్, నల్లగొండ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డా॥అమరేందర్‌రెడ్డి, దివీస్ పరిశ్రమ లైసన్ ఆఫీసర్ బి.కిషోర్‌కుమార్ చౌదరి తదితరులున్నారు.

# ఘనంగా శివాలయం ఆరో వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 14 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పాటిమీది బక్తాంజనేయ స్వామి దేవాలయంలోని శివాలయం ఆరో వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ దాతలు సోమవరం సత్యయ్యగుప్తా-వెంకటమ్మ, వారి కుమారులు రమేష్-దీప్తి, సురేష్-సుష్మల దంపతులు శివలింగానికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలచే సామూహికంగా కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. వేడుకల్లో ఆలయ అధ్యక్షులు సందగళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఊడుగు రమేష్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బొడిగె బాలక్రిష్ణగౌడ్, గుజ్జుల రవీందర్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, మంచికంటి భాస్కర్‌గుప్తా, కామిశెట్టి వెంకటేశం, దేవ రాజు, చెవ్వగోని మహేష్, మునుకుంట్ల సత్యనారాయణ, కుక్కల నర్సింహా, సందగళ్ల సతీష్, గోశిక నర్సింహా, దాచెపల్లి శ్రీనివాస్, కాంశెట్టి చంద్రశేఖర్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గంతో సమస్యలు సత్వర పరిష్కారం

భువనగిరి, జూన్ 14 ప్రభాతవా



రాజీమార్గంతో సమస్యల సత్వర పరిష్కారం అవుతాయని అదే రాజమార్గమని మొదటి శ్రేణి యాదగిరిగుట్ట జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కె. చండేశ్వరి దేవి అన్నారు. శనివారం యాదగిరిగుట్టలో కోర్టు ఆవరణలో జరిగిన లోక అదాలత్ కార్యక్రమం సందర్భంగా దీర్ఘకాలంలో ఉన్న అనేక కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు. 374 కేసులు రాజీ పద్దట్లు, కొట్టివేసినట్లు చెప్పారు. రాజపేట మండలంలో ఒకే వ్యక్తిపై ఉన్న 16 కేసులను రాజీమార్గం ద్వారా కొట్టివేసారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినాష్, ఏసిపి శ్రీనివాసరావు, సిఐ మాదాసు శంకర్ గౌడ్, భాస్కర్, రాజపేట ఎస్సై అనిల్ కుమార్, యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూదగాని శ్రీహరి గౌడ్, ఉపాధ్యక్షులు పెంట రమేష్, ప్రధాన కార్యదర్శి ఐరేని కృష్ణ, కోశాధికారి గణేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రేణుక, సంతోష, నవిత న్యాయ వాదులు పాల్గొన్నారు.